ح جمعية الدعوة و الارشاد وتوعية الجاليات بالربوة ، ١٤٤٥ هـ

بن باز ، عبد العزيز

حكم السحر والكهانة - تلغو. / عبد العزيز بن باز - ط.١ -.

الرياض ، ١٤٤٥هـ

٣٨ ص ؛ ١٤ × ٢١ سم

ردمك: ٥-٦٤-٨٤١٧-٦٠٣-٩٧٨

١٤٤٥ / ١٢٤٠٠

شركاء التنفيذ:

دار الإسلام — جمعية الربوة — رواد الترجمة — المحتوى الإسلامي

يتاح طباعة هذا الإصدار ونشره بأي وسيلة مع الالتزام بالإشارة إلى المصدر وعدم التغيير في النص.

Telephone: +966114454900
ceo@rabwah.sa
P.O.BOX: 29465
RIYADH: 11557
www.islamhouse.com

بسم الله الرحمن الرحيم

*అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం.*

# ముందుమాట

స్థుతులన్ని అల్లాహ్ కొరకే, దైవ ప్రవక్త పై, ఆయన కుటుంబము పై, ఆయన అనుచరుల పై, ఆయన మార్గమును అనుసరించిన వారిపై శుభాలు, శాంతి కురియుగాక. అమ్మాబాద్ :

నిశ్చయంగా మంత్రజాలము (జాదూ) పెద్ద పాపములలోంచిది. మరియు అల్లాహ్, ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వేటి నుండి జాగ్రత్తగా ఉండమని ఆదేశించారో ఆ ఏడు వినాశకాలలోంచిది. ఈ కాలంలో మంత్రజాలము వ్యాపించి ఉంది. మరియు రకరకాల రూపములలో, అనేక రకాలుగా బహిర్గతమై ఉన్నది. అప్పుడప్పుడు మనోరంజనము, ఆహ్లాదము పేరుతో ఏర్పరచిన సినిమాలలో లభిస్తుంది మరియు అప్పుడప్పుడు సన్యాసత్వము, అద్భుతాల చాటింపులలో లభిస్తుంది మరియు ఒక్కొక్క సారి షరఈ మంత్రతంత్రాల పరదాల కింద కనబడుతుంది. ఒక్కొక్కసారి నాటు వైద్యము, మూలికల వైద్యం పేరుతో కనబడుతుంది. ఇతరత్రా రూపములలో చేతబడి బహిర్గతమవుతుంది మరియు ఇది అజ్ఞానుల పై, ఎవరి వద్దనైతే ధర్మం విషయంలో అంతఃదృష్టి లేదో వారిపై గోప్యంగా ఉన్నది.

ఎందుకంటే సౌదీ అరేబియా గ్రాండ్ ముఫ్తీ అయిన మరియు హైఅతు కిబారుల్ ఉలమా, ఇదారతుల్ బుహూసిల్ ఇల్మియ్య వల్ ఇఫ్తా చైర్మెన్ అయిన గౌరవనీయులైన షేక్ అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ బాజ్ రహిమహుల్లాహ్ పుస్తకములో మంత్రజాలము (జాదూ), దాని నుండి వారింపు ఆదేశం మరియు జ్యోతిష్కుల వద్దకు వెళ్ళటం గురించి ఆదేశం సులభమైన పద్ధతిలో పొందుపరచబడినది. అది ఖుర్ఆన్, హదీసుల ఆధారములతో పొందుపరచబడినది. ఇస్లామిక్ వ్యవహారాల, ఎండోమెంట్స్ ల, సందేశ ప్రచారము, గైడెన్స్ ల మంత్రిత్వ శాఖ ఈ పుస్తకమును ప్రచురించి ప్రసరణ చేయదలచినది.

మంత్రజాలము ఆదేశము మరియు జ్యోతిష్కుల వద్దకు, మంత్రజాలము చేసేవారి వద్దకు వెళ్ళే ఆదేశము గురించి వివరణ విషయంలో గౌరవనీయులైన ఆయన ఈ పుస్తకము ఆయన యొక్క శుభప్రదమైన ప్రయత్నంలో నుంచి ఒక భాగముగా షుమారు చేయబడుతుంది. ప్రజలను మంచి వైపుకు పిలవటం విషయంలో, దర్మమును అర్ధం చేసుకునే వైపు పిలవటంలో, ఆదేశములను ప్రకటించటంలో, చెడుల నుండి వారించటం, వాటి నుండి హెచ్చరించటంలో, ముస్లింలను హితోపదేశం చేయటంలో మరియు వారిని దైవగ్రంధమును, దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సంప్రదాయమును అదిమి పట్టుకునే వైపు పిలవటంలో మరియు మన్హజె సల్ఫె సాలిహ్ పై నడిచే వైపు మరియు ఇతర ధర్మాలను, అసత్య విశ్వాసాలను రద్దు పరచటం వైపు పిలవటంలో ఆయన ఎనలేని నిరంతర ప్రయత్నము కలదు.

మరియు ఇదే అది. ఈ మార్గంపై పట్టణాలు నడిచాయి మరియు దానికి నాయకత్వం వహించాయి. దానిపై అల్లాహ్ వాటికి స్థిరత్వమును ప్రసాదించాడు మరియు దాని కొరకు సహాయము యొక్క, మద్దతు యొక్క కారకములను సిద్ధపరచాడు మరియు అల్లాహ్ పుస్తక రచయిత అయిన గౌరవనీయులైన షేక్ అల్లామాకు ఉత్తమ బహుమతి మరియు మంచి ప్రతిఫలం ప్రసాదించాడు.

మరియు నేను అల్లాహ్ తో వేడుకుంటున్నాను ఆయన దాని ద్వారా దానిని చదివిన వారికి లేదా దానిని విన్న వారికి లేదా దానిని తెలుసుకున్న వారికి ప్రయోజనం కలిగించమని మరియు మనందరిని ఖుర్ఆన్, సున్నత్ ను అదిమి పట్టుకోవటం కొరకు మార్గనిర్దేశకం చేయమని మరియు మమ్మల్ని షైతాన్ యొక్క దుష్ప్రేరణల నుండి, అతని మార్గముల నుండి, అతని దారుల నుండి రక్షించమని (నేను వేడుకుంటున్నాను). నిశ్చయంగా ఆయన దీని కార్యసాధకుడు మరియు దాని సామర్ధ్యం కలవాడు మరియు అల్లాహ్ సరైన మార్గ నిర్దేశకుడు మరియు అల్లాహ్ మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై, ఆయన కుటుంబం పై మరియు ఆయన సహచరులందరిపై శుభాలను, శాంతిని కురిపించుగాక.

*- అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ ముహ్సిన్ అత్తుర్కీ*

## మంత్రజాలం, జ్యోతిష్కం యొక్క ఆదేశం మరియు దానికి సంబంధించిన వాటి ఆదేశం.

అల్హమ్దులిల్లాహి వహ్దహ్, వస్సలాతు వస్సలాం అలా మన్లా నబియ్య బఅదహ్ :

ప్రస్తుత కాలంలో మంత్రజాలం చేసేవారు చాలా మంది కనబడుతున్నారు. వారు వైద్యము వచ్చినట్లు వాదించి మంత్రజాలము, జోతిష్కము పద్ధతి ద్వారా వైద్యం చేస్తున్నారు. వీరు పలు ప్రాంతములలో వ్యాపించి ఉన్నారు. వీరు అజ్ఞాన ప్రజలను మోసం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులు ఉండటం వలన అల్లాహ్ మరియు ఆయన దాసుల ప్రయోజనం కొరకు నేను ఇస్లాం మరియు ముస్లిములకు పెద్ద ప్రమాదమున్న ఈ పద్ధతిని స్పష్టపరచదలచాను. అందులో అల్లాహేతరులతో సంబంధము మరియు ఆయన ఆదేశమునకు, ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమునకు వ్యతిరేకత ఉన్నదని తెలియపరచదలచాను.

కావున నేను అల్లాహ్ సహాయముతో చెబుతున్నాను వైద్యం చేయించుకోవటం సమ్మతము. ఒక ముస్లిం అంతర్గత రోగాల లేదా సర్జరీ లేదా నరాల లేదా అటువంటి వాటి డాక్టర్ వద్దకు వెళ్ళాలి. అతనితో తమ రోగమును పరిశోధించుకుని వైద్యశాస్త్రంలో తెలిసినవిధంగా చట్టబద్ధంగా అనుమతించబడిన ఔషధాలతో చికిత్స చేయించుకోవాలి. ఎందుకంటే ఇది సాధారణ కారకాలను తీసుకోవడం అనేది అల్లాహ్ పై ఉన్న నమ్మకమునకు వ్యతిరేకము కాదు. నిశ్చయంగా అల్లాహ్ రోగమును పుట్టించాడు దానికి తోడుగా దాని వైద్యమునూ పుట్టించాడు. దానిని తెలుసుకునేవారు తెలుసుకుంటారు. తెలుసుకోనివారు తెలుసుకోరు. అల్లాహ్ తన దాసులపై నిషేధించిన వాటిలో వారి కొరకు వైద్యమును ఉంచలేదు.

ఒక రోగి తన రోగము గురించి తెలుసుకోవటం కొరకు అగోచర విషయాల జ్ఞానం తెలుసని వాదించే జ్యోతిష్కుల వద్దకు వెళ్ళటం ధర్మసమ్మతం కాదు. అలాగే వారి తెలియపరచే విషయాలలో వారు సత్యవంతులని విశ్వసించటం కూడా సమ్మతం కాదు. ఎందుకంటే వారు ఊహాగానాలు చేస్తున్నారు లేదా తాము తలచుకున్న వాటిపై సహాయం కొరకు జిన్నులను ప్రత్యక్షపరుస్తున్నారు. వీరందరి వ్యవహారము వీరు అగోచర విషయాల గురించి తెలుసు అని వాదించినప్పుడు అవిశ్వాస, అపమార్గ వ్యవహారము అది.

ఇమామ్ ముస్లిం రహిమహుల్లాహ్ తన సహీహ్ పుస్తకములో దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారని ఉల్లేఖించారు :

**జ్యోతిష్కుడి వద్దకు వెళ్ళి అతన్ని ఏదైనా విషయం గురించి అడిగి తెలుసుకొని దాన్ని నమ్మినట్లైతే ఆ వ్యక్తి నమాజు నలభై రోజుల వరకు ఆమోదించబడదు.**

హజ్రత్ అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం. ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం ఇలా అన్నారు :-

**ఒక జ్యోతిష్కుని వద్దకు వచ్చి అతను చెప్పినదంతా నిజమని విశ్వసించినవాడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించిన దానిని తిరస్కరించాడు.**

అబూ దావూద్ మరియు అహలుస్సునసుల్ అర్బఅ దీనిని ఉల్లేఖించారు, మరియు హాకిమ్ దీనిని దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఈ పదాలతో ప్రామాణికమైనదిగా తెలియపరచారు : ఒక జ్యోతిష్కుని వద్దకు గాని యాజకుని వద్దకు గాని వచ్చి అతను చెప్పినదంతా నిజమని విశ్వసించినవాడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించిన దానిని తిరస్కరించాడు.

హజ్రత్ ఇమ్రాన్ ఇబ్నె హుసైన్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం. ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా అన్నారు :

**ఈ విధంగా చేసినవాడు మనలోని వాడుకాదు:**

**శకునం తీసినవాడు, తీయించుకున్న వాడు, జ్యోతిష్యంచెప్పినవాడు, చెప్పించుకున్న వాడు, చేతబడి చేసినవాడు చేయించినవాడు, జ్యోతిష్కుడి వద్దకు వచ్చి అతడు చెప్పిన మాటలు దృవీకరించినవాడు ఖచ్చితంగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లమ్ తెచ్చిన షరీఅత్'ను(కుఫ్ర్) ధిక్కరించాడు.**

దీనిని బజ్జార్ జయ్యిద్ సనద్ తో ఉల్లేఖించారు.

ఈ హదీసులలో జోతిష్యుల వద్దకు, చేతబడి చేసేవారి వద్దకు, అటువంటి వారి వద్దకు వెళ్ళటం నుండి వారు చెప్పిన వాటిని నమ్మటం నుండి వారింపు మరియు దానిపై హెచ్చరిక ఉన్నది. కావున కార్యనిర్వాహకులు, ధార్మిక వ్యవహారములను పరిశోధించేవారు, ఇంకా అధికారము, సామర్ధ్యము కలవారి బాధ్యత ఏమిటంటే వారు జ్యోతిష్కుల, పురోహితుల వద్దకు రావటం నుండి నిర్మూలించాలి, మరియు బజారులలో ఇతర ప్రదేశములలో వారిని దానిని ఉపయోగించటం నుండి నిరోధించాలి. వారిని కఠినంగా వారించాలి, వారి వద్దకు వచ్చే వారిని వారించాలి. వీరి కొన్ని విషయములు నిజమవటం వలన మరియు వీరి వద్దకు వచ్చే జనం ఎక్కువగా ఉండటం వలన మోసపోకూడదు. వారి వద్దకు వచ్చేవారు అజ్ఞానులు. ఎందుకంటే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్దకు వెళ్ళటం నుండి, వారితో అడగటం నుండి, వారిని నమ్మటం నుండి వారించారు. ఎందుకంటే అందులో పెద్ద విభేదాలు, తీవ్ర ప్రమాదాలు, చెడ్డ పర్యవసాలు కలవు మరియు వారు అసత్యులు, పాపాత్ములు. అలాగే ఈ హదీసులలో జ్యోతిష్కుల, మంత్రజాలము చేసేవారి అవిశ్వాసం

పై ఆధారం ఉన్నది. ఎందుకంటే వారు అగోచర విషయాల జ్ఞానం ఉన్నదని వాదిస్తున్నారు. ఇది అవిశ్వాసము మరియు వీరు తమ ఉద్దేశమును చేరుకోవటానికి జిన్నుల సహకారం తీసుకుంటున్నారు. మరియు అల్లాహ్ ను వదిలి వారిని ఆరాధిస్తున్నారు. ఇది అల్లాహ్ పట్ల అవిశ్వాసము మరియు ఆయనతో పాటు సాటి కల్పించటం అవుతుంది. అగోచర విషయాల జ్ఞానం ఉన్నదని వాదించేవారిని నమ్మేవారు వారిలాంటి వారే అవుతారు. ఈ విషయములను వారితో నేర్చుకునే ప్రతీ ఒక్కడి నుండి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరవాద రహితుడు. ఒక ముస్లింకి వారు తెలిపిన విధంగా వైద్యం చేయటం సమ్మతం కాదు అంటే చేతబడితో గీతలు గీయటం, తూటాలను పేల్చటం మరియు అటువంటివే వారికి తెలిసినటువంటి పరియాచకములు. ఎందుకంటే ఇవన్నీ జ్యోతిష్కములో నుంచివి మరియు ప్రజలను సందేహములో పడవేసేవి. వీటి పై ఎవరైతే సంతుష్టపడతాడో అతడు వారి అసత్య, అవిశ్వాస కార్యాల్లో వారికి దోహదపడినవాడు అవుతాడు. అలాగే ఏ ముస్లిం కొరకు కూడా వారి వద్దకు వెళ్ళి వారితో ఆ వ్యక్తి గురించి దర్యాప్తు చేయటం అతని యొక్క కుమారునితో లేదా అతని దగ్గరి బంధువుతో వివాహం చేయవలసి ఉన్నదో లేదా ఆ భార్యాభర్తల మధ్య, వారి కుటుంబము మధ్య ఉన్న ప్రేమ, విశ్వసనీయత లేదా శతృత్వం, విభేదాల గురించి మరియు అటువంటి వాటి గురించి దర్యాప్తు చేయటం సమ్మతం కాదు. ఎందుకంటే ఇది అగోచర జ్ఞానములోంచిది. అది అల్లాహ్ కు తప్ప ఎవరికీ తెలియదు.

మంత్రజాలము (చేతబడి) నిషేధిత అవిశ్వాసాల్లోంచిది. ఎలాగైతే అల్లాహ్ సూరే బఖరాలో ఇద్దరు దూతల విషయంలో ఇలా సెలవిచ్చాడు :

*ఎవరికైనా ఆ విద్యను నేర్పేటప్పుడు, వారిద్దరు (దైవదూతలు) ఇలా చెప్పే వారు: "నిశ్చయంగా మేము (మానవులకు) ఒక పరీక్ష! కాబట్టి మీరు (ఈ మంత్రజాలవిద్యను నేర్చుకొని) సత్యతిరస్కారులు కాకండి." అయినప్పటికీ వారు (ప్రజలు), భార్యా-భర్తలకు ఎడబాటు కలిగించేది (జాలవిద్య) వారిద్దరి దగ్గర నేర్చుకునేవారు. మరియు అల్లాహ్ అనుమతి లేనిదే, దాని ద్వారా ఎవరికీ ఏ మాత్రం హాని కలిగించలేరు. మరియు వారు నేర్చుకునేది, వారికి నష్టం కలిగించేదే, కాని లాభం కలిగించేది ఎంత మాత్రం కాదు మరియు వాస్తవానికి దానిని (మంత్రజాలవిద్యను) స్వీకరించే వానికి పరలోక సౌఖ్యాలలో ఏ మాత్రమూ భాగం లేదని వారికి బాగా తెలుసు మరియు వారు ఎంత తుచ్ఛమైన సొమ్ముకు బదులుగా తమను తాము అమ్ముకున్నారో! ఇది వారికి తెలిస్తే ఎంత బాగుండేది![1]*

గౌరవోన్నతమైన ఈ వాక్యములు చేతబడి చేయటం అవిశ్వాసమని మరియు చేతబడి చేసేవారు భార్యాభర్తల మధ్య దూరమును కలుగచేస్తారని సూచిస్తున్నవి. అలాగే చేతబడి చేయటం అన్నది స్వయంగా ఎటువంటి ప్రయోజనం గాని, నష్టంగాని కలుగచేయదని సూచిస్తున్నవి. అది అల్లాహ్ యొక్క విశ్వ విధి అనుమతితో ప్రభావం చూపుతుంది. ఎందుకంటే అల్లాహ్ సుబహానహు వతఆలాయే మంచి చెడులను సృష్టించాడు మరియు నిశ్చయంగా ముష్రికుల నుండి వారసత్వంగా ఈ విద్యను పొందిన మాంత్రికుల వలన నష్టము తీవ్రమైనది మరియు ప్రమాదము అధికమైనది. వారు దాని ద్వారా బుద్ధి పరంగా బలహీనులైన వారిని సందేహానికి గురి చేస్తున్నారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజిఊన్. మేము అల్లాహ్ పై నమ్మకమును కలిగి ఉన్నాము. ఆయన ఎంతో మంచి పరిరక్షకుడు. అలాగే గౌరవోన్నతమైన ఆయతులు చేతబడి నేర్చుకునే వారు తమకు లాభం కలిగించకుండా నష్టం కలిగించే వాటిని నేర్చుకుంటున్నారని మరియు వారికి అల్లాహ్ వద్ద ఎటువంటి భాగం లేదని సూచిస్తున్నాయి. ఇది వారికి ఇహపరాలలో కలిగే నష్ట తీవ్రత పై సూచించే పెద్ద బెదిరింపు మరియు వారు తుచ్ఛమైన ధరలకు తమ ప్రాణములను అమ్మివేశారు. అందుకనే అల్లాహ్ దానిపై తన మాటల్లో వారిని ఇలా దూషించాడు : ఎంత చెడ్డదైన వస్తువుకు బదులుగా

[1] *సూరతుల్ బఖర- ఆయతు 102*

వారు తమను తాము అమ్ముకుంటున్నారో వారికి తెలిస్తే ఎంత బాగుండును.[2] షిరాఉ అంటే ఇక్కడ అమ్మటం అర్థము.

మనం అల్లాహ్ తో మంత్రజాలము చేసేవారి, జ్యోతిష్యుల కీడు నుండి మరియు చేతబడి చేసేవారందరి కీడు నుండి రక్షణను, భద్రతను కోరుతున్నాము. అలాగే ఇంకా ముస్లిములను వారి కీడు నుండి రక్షించమని మరియు ముస్లిం పాలకులకు వారి నుండి రక్షించే, దాసులు వారి కీడు నుండి మరియు వారి దుష్చర్యల నుండి విముక్తి పొందేవరకు వారిలో అల్లాహ్ ఆదేశమును జారీ చేసే భాగ్యమును కలిగించమని అల్లాహ్ తో వేడుకుంటున్నాము. నిశ్చయంగా ఆయన అత్యోదార్యము గలవాడు, దాతృత్వము గలవాడు.

కావున అల్లాహ్ సుబహానహువ తఆలా తన దాసుల కొరకు వారు చేతబడి వాటిల్లక ముందే దాని నుండి జాగ్రత్తపడే విషయాలను ధర్మబద్ధం చేశాడు మరియు అది వాటిల్లిన తరువాత దాని వైద్యం చేసుకునే వాటిని తన వైపు నుండి వారి కొరకు కారుణ్యముగా, వారి వైపు తన తరుపు నుండి ఉపకారముగా మరియు వారిపై తన అనుగ్రహమును పరిపూర్ణం చేసేవిధంగా వారికి స్పష్టపరచాడు.

ఈ క్రింద చేతబడి వాటిల్లక ముందు దాని ప్రమాదముల నుండి జాగ్రత్తపడే విషయాలు మరియు చేతబడి వాటిల్లిన తరువాత ధర్మబద్ధమైన సమ్మతమైన వాటి నుండి వైద్యం చేసుకునే విషయాలు స్పష్టపరచబడ్డాయి.

ఇక చేతబడి వాటిల్లక ముందు దాని ప్రమాదముల నుండి జాగ్రత్త వహించవలసిన విషయాలు. వాటిలో ముఖ్యమైనవి, ప్రయోజనకరమైనవి: షరఈ అజ్కార్, దుఆలు, శరణువేడుకునే సున్నత్ పరమైన విధానాలతో భద్రతను కల్పించుకోవటం. వాటిలో నుంచి ప్రతీ ఫర్జ్ నమాజు తరువాత సలాం తిరిగిన తరువాత సున్నత్ పరమైన అజ్కారులను చదివిన తరువాత ఆయతుల్ కుర్సీ చదవటం, మరియు దానిని నిదురపోయే ముందు చదవటం. ఆయతుల్ కుర్సీ దివ్య ఖుర్ఆన్ ఆయతులలో నుంచి గొప్ప వాక్యము. మరియు అల్లాహ్ సుబహానహువ తఆలా వాక్కు ఇలా ఉన్నది: అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు. ఆయన సజీవుడు, విశ్వవ్యవస్థకు ఆధార భూతుడు. ఆయనకు కునుకు రాదు మరియు నిదుర రాదు. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఆయనకు చెందినదే. ఆయన సమ్ముఖంలో - ఆయన అనుజ్ఞ లేకుండా - సిఫారసు చేయగల వాడెవడు? వారి ముందున్నదీ మరియు వారి వెనుక నున్నదీ అన్నీ ఆయనకు బాగా తెలుసు. మరియు ఆయన కోరితే తప్ప, ఆయన జ్ఞానవిశేషాలలో ఏ విషయమూ

[2] *సూరతుల్ బఖర-ఆయతు 102.*

వారి గ్రాహ్యపరధిలోకి రాదు. ఆయన కుర్సీ ఆకాశాలనూ మరియు భూమినీ పరివేష్టించి ఉన్నది. వాటి సంరక్షణ ఆయనకు ఏ మాత్రం అలసట కలిగించదు మరియు ఆయన మహోన్నతుడు, సర్వోత్తముడు.[3]
మరియు వాటిలో నుంచి :

*{ఖుల్ హువల్లాహు అహద్}[4],*
*{ఖుల్ అఊజు బిరబ్బిల్ ఫలఖ్}[5],*
*{ఖుల్ అఊజు బిరబ్బిన్నాస్}[6]*

ను ప్రతీ ఫర్జ్ నమాజు తరువాత చదవటం మరియు ఈ మూడు సూరాలను ఫజర్ నమాజు తరువాత దినపు మొదటి వేళలో, మగ్రిబ్ నమాజు తరువాత రాత్రి మొదటి వేళలో, నిదురపోయేటప్పుడు మూడుసార్లు చదవటం, వాటిలో నుంచి రాత్రి మొదటి వేళలో సూరతుల్ బఖరా చివరి రెండు ఆయతులను చదవటం అవి :

*{ఈ ప్రవక్త తన ప్రభువు తరుపు నుండి, తన పై అవతరింపజేయబడిన దానిని విశ్వసించాడు మరియు (అదే విధంగా) విశ్వాసులు కూడా (విశ్వసించారు). వారంతా అల్లాహ్ ను, ఆయన దూతలను, ఆయన గ్రంధాలను మరియు ఆయన ప్రవక్తలను విశ్వసించారు. వారంటారు: "మేము ఆయన ప్రవక్తల మధ్య ఎలాంటి భేదభావాలను చూపము. మరియు మేము (ఆదేశం) విన్నాము మరియు దానిని శిరసావహించాము, నీ క్షమాభిక్షను అర్థిస్తున్నాము, ఓ మా ప్రభూ! మా గమ్యస్థానం నీ వైపుకే ఉంది.}[7]*

సూర చివరి వరకు.

ప్రామాణికమైన హదీసులో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నిరూపితమైనది. ఆయన ఇలా సెలవిచ్చారు : రాత్రి పూట ఆయతుల్ కుర్సీ చదివిన వాడిపై అల్లాహ్ తరుపు నుండి ఒక రక్షకుడు నియమితుడవుతాడు. అతడు ఉదయం నిదుర మేల్కొనే వరకు షైతాను అతని దగ్గరకు రాడు. ఇది కూడా

[3] *సూరతుల్ బఖర-ఆయతు 255*

[4] *సూరతున్నాస్ 1 వ ఆయతు*

[5] *సూరతుల్ ఫలఖ్ 1 వ ఆయతు*

[6] *సూరతున్నాస్ 1 వ ఆయతు*

[7] *సూరతుల్ బఖర-ఆయతు 285*

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నిరూపితమైనది. ఆయన ఇలా సెలవిచ్చారు : ఎవరైతే రాత్రి సూరే బఖరా యొక్క చివరి రెండు వాక్యాలను పఠిస్తాడో అవి అతనికి సమృద్ధం అవుతాయి. మరియు అర్థం అల్లాహ్ కు బాగా తెలుసు : అవి రెండు అతనికి ప్రతీ చెడు నుండి (రక్షణ కొరకు) సరిపోతాయి. అందులో నుంచి రాత్రింబవళ్ళు, ఏదైన నివాసము వద్ద లేదా ఎడారిలో లేదా ఆకాశములో లేదా సముద్రంలో అల్లాహ్ వాక్యములతో ఆయన సృష్టించిన ప్రతీ కీడు నుండి ఎక్కువగా శరణు వేడుకోవటం. ఎందుకంటే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: గమ్య స్థానం లో చేరుకున్న వాడు ఈ దుఆ పఠించాలి ;

***అఊజు బి కలిమాతిల్లాహిత్తామ్మా తి మిన్ షర్రి మా ఖలఖ్'***

అప్పుడు అతనికి అక్కడి నుండి తిరిగి వెళ్ళేవరకు ఏ రకమైన వస్తువు నష్టం కలిగించదు. అందులో నుంచి ఉదయపు మొదటి వేళలో, రాత్రి మొదటి వేళలో ప్రతీ ముస్లిం ఈ దుఆను మూడు సార్లు చదవటం : అల్లాహ్ నామముతో ఆరంభిస్తున్నాను. ఆయన నామముతో భూమ్యాకాశములలో ఏదీ నష్టం కలిగించదు మరియు ఆయన సర్వం వినేవాడు, తెలుసుకునేవాడు. ఈ విషయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ప్రోత్సాహం నిరూపించబడటం వలన మరియు ఇది ప్రతీ చెడు నుండి భద్రతకు కారణం అవటం వలన. ఈ అజ్కార్ లు మరియు శరణు వేడుకునే దుఆలు అల్లాహ్ పై సత్య హృదయంతో విశ్వాసమును కలిగి ఉండి ఆయన పై నమ్మకమును కలిగి ఉండి అవి దేనిపైనైతే సూచిస్తున్నాయో వాటిని అర్థం చేసుకుని వాటి పట్ల శ్రద్ధ వహించే వారి కొరకు చేతబడి, ఇతరత్రా వాటి కీడు నుండి జాగ్రత్త పడటానికి గొప్ప కారకాలు. మరియు అవి చేతబడి సంభవించిన తరువాత దానిని తొలగించటానికి గొప్ప ఆయుధాలు కూడాను. దానికి తోడు కీడును తొలగించమని, ఆపదను దూరం చేయమని అల్లాహ్ తో కడు ధీనంగా వేడుకోవాలి, ఆయనను అర్థించాలి. చేతబడి మరియు ఇతర రోగముల వైద్యము విషయంలో దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నిరూపితమైన దుఆలలో నుంచి ఇవి :

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వాటితో తన అనుచరులను మంత్రించేవారు :

***అల్లాహుమ్మ రబ్బన్నా స్'అజ్ హిబల్ బాస్'వష్ఫి అంతష్షాఫీ 'లా షాఫిఅ ఇల్లా షిఫాఉక్ షిఫాఅన్ లాయుగాదిరు సఖమా'.***

దీనిని ఆయన మూడు సార్లు పలికే వారు. హజ్రత్ జిబ్రయీల్ అలైహిస్సలాం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మంత్రించిన మంత్రములో నుంచి ఇది కూడా ఉన్నది ఆయన ఇలా పలికారు : నేను అల్లాహ్ నామముతో నీకు మంత్రిస్తున్నాను నీకు బాధ కలిగించే ప్రతీ వస్తువు నుండి, ప్రతీ ప్రాణము యొక్క లేదా అసూయపడే దృష్టి కీడు నుండి. అల్లాహ్ నీకు నయం చేయుగాక. అల్లాహ్ నామముతో నీకు

మంత్రిస్తున్నాను. ఈ దుఆను మూడు సార్లు చదవాలి. చేతబడి వాటిల్లిన తరువాత దాని వైద్యము. ప్రత్యేకించి ఆ మనిషి ఎవరైతే భార్యతో సంభోగము చేయటం నుండి ఆపబడ్డాడో అతనికి ప్రయోజనకరమైన వైద్యము. ఏడు పచ్చని రేగు ఆకులను తీసుకుని వాటిని రాయితో లేదా వేరేవాటితో నూరాలి. వాటిని ఒక పాత్రలో వేసి అందులో స్నానానికి అవసరమైన నీటిని వేసి అందులో

---

*ఆయతుల్ కుర్సీ*, *{ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్}*[8],

*{ఖుల్ హువల్లాహు అహద్}*[9],

*{ఖుల్ అఊజు రబ్బిల్ ఫలఖ్}*[10],

*{ఖుల్ అఊజు రబ్బిన్నాస్}*[11]

---

మరియు సూరే ఆరాఫ్ లో ఉన్న చేతబడికు సంబంధించిన ఈ ఆయతులు చదవాలి. అవి : మేము మూసాకు : నీ చేతి కర్రను విసురు అని ఆదేశించాము. అప్పుడది వారి కనికట్టు విన్యాసాలను మింగేయసాగింది. ఈ విధంగా సత్యం తేటతెల్లమయింది. వారు చేసినదంతా అసత్యంగా మిగిలిపోయింది. వారు ఓడిపోయి, పరాభవంపాలై వెనుతిరిగారు.[12]మరియు సూరే యూనుస్ యొక్క ఆయతులు అవి : ఆరితేరిన మాంత్రికులందరినీ నా ముందు హాజరుపరచండి అని ఫిర్ఔన్ ఆదేశించాడు. మాంత్రికులు వచ్చినప్పుడు మీరు పడవేయాలనుకున్న వాటిని పడవెయ్యండి అని మూసా వారితో అన్నారు. వారు పడవేయగానే మాంత్రికులతో మూసా ఇలా అన్నారు మీరు తెచ్చినది మంత్రజాలం. అల్లాహ్ దానిని మిథ్యగా చేసి చూపిస్తాడు. అల్లాహ్ ఇలాంటి కల్లోల జనకుల పనిని చక్కబడనివ్వడు. అపరాధులకు మింగుడపడకపోయినాసరే అల్లాహ్ తన ఆదేశాల ద్వారా సత్యాన్ని సత్యంగా నిరూపిస్తాడు.[13]మరియు సూరె తాహా లోని ఆయతులు : వారు ఓ మూసా ముందు నువ్వైనా పడవెయ్యి లేదా ముందు మేమైనా పడవేస్తాము అని అన్నారు. ఆయన ఇలా పలికారు పరవాలేదు ముందు మీరే పడవెయ్యండి. అప్పుడు వారి త్రాళ్ళు, వారి కర్రలు వారి మంత్ర శక్తిచే పరిగెత్తుతున్నట్లు ఆయనకు తలపించాయి. అప్పుడు మూసా

---

[8] *సూరతుల్ కాఫిరూన్ 1 వ ఆయతు*

[9] *సూరతుల్ ఇఖ్లాస్ 1 వ ఆయతు*

[10] *సూరతుల్ ఫలక్ 1 వ ఆయతు*

[11] *సూరతున్నాస్ 1 వ ఆయతు*

[12] *సూరతుల్ ఆరాఫ్ 117 - 119 ఆయతులు.*

[13] *సూరతు యూనుస్ 79 - 82 ఆయతులు.*

మనసులోనే భయపడ్డాడు. అప్పుడు మేమిలా అన్నాము : నువ్వు ఏమాత్రం భయపడకు నిశ్చయంగా నీదే పైచేయి అవుతుంది నీ కుడి చేతిలో ఉన్న దానిని పడవేయి అది వాళ్ల మాయాజాలాన్ని ఇట్టే మింగేస్తుంది. వాళ్లు కల్పించిందంతా మాంత్రికుల జిమ్మిక్కు మాత్రమే మాంత్రికుడు ఏవిధంగా వచ్చినా సఫలీకృతుడు కాలేడు.[14]

ఈ తెలియపరచబడిన ఆయతులను నీళ్లలో చదివి ఊదిన తరువాత దాని నుండి మూడు గుటుకల నీటిని త్రాగి మిగిలిన వాటితో స్నానం చేయాలి. దీని ద్వారా అల్లాహ్ తలచుకుంటే రోగము నయం అవుతుంది. ఒక వేళ రెండూ లేదా ఎక్కువ సార్లు దాన్ని ఉపయోగించే అవసరమే ఉంటే రోగం నయం అయ్యే వరకు చేయటంలో ఎటువంటి దోషం లేదు.

చేతబడిని నయం చేసే వైద్యంలో నుంచి ప్రయోజనకరమైన వైద్యం ఏమిటంటే చేతబడి చేసిన వస్తువు పెట్టిన ప్రదేశము నేలలో లేదా ఏదైన కొండలో లేదా ఇతర చోట ఎక్కడ ఉందో గుర్తించటం కోసం ప్రయత్నించాలి. దాన్ని తీసి నాశనం చేస్తే చేతబడి ప్రభావం నిర్వీర్యమైపోతుంది.

ఈ విషయాలను తెలియచేయటం అవసరము వేటితోనైతే చేతబడి నుండి జాగ్రత్తగా ఉండవచ్చు మరియు వాటితో చేతబడి యొక్క వైద్యం చేయవచ్చు. వల్లాహు వలియ్యుత్తౌఫీఖ్.

ఇక చేతబడి చేసేవారి చర్యలతో దాని వైద్యం చేయటం ఏదైతే జంతువును కోయటం ద్వారా లేదా ఇతరవాటిని బలి ఇవ్వటం ద్వారా జిన్నులకు దగ్గరవటం వంటిది. ఇది సమ్మతం కాదు. ఎందుకంటే అది షైతాను చర్యల్లోంచిది. అంతేకాదు అది పెద్ద షిర్కులోంచిది. కాబట్టి వీటి నుండి దూరంగా ఉండటం ఎంతో అవసరం. అలాగే జ్యోతిష్కులతో, పూజారులతో మరియు చేతబడి చేసే వారితో అడిగి వైద్యం చేయటం మరియు వారు చెప్పిన వాటిని ఉపయోగించటం సరి కాదు. ఎందుకంటే వారు విశ్వాసపరులు కారు మరియు వారు అబద్ధపరులు, పాపాత్ములు. అగోచర విషయాల జ్ఞానం తమకు తెలుసని వాదించేవారు మరియు ప్రజలను మోసానికి గురిచేసేవారు. వాస్తవానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారి వద్దకు వెళ్ళటం నుండి, వారి వద్దకు వచ్చి అడగటం నుండి, వారు చెప్పిన వాటిని నిజమని నమ్మటం నుండి హెచ్చరించారు. దీని ప్రస్తావన ఈ పుస్తకం యొక్క ఆరంభంలోనే చేయబడింది. ప్రామాణికమైన హదీసులో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నిరూపితమైనది. ఆయనను నష్రహ్ గురించి అడిగితే ఇలా సమాధానమిచ్చారు : అది షైతాను చర్యల్లోంచిది. దీనిని ఇమామ్ అహ్మద్ మరియు

[14] *సూరతు తాహా 65 - 69 ఆతులు.*

అబూదావుద్ జయ్యిద్ సనద్ తో ఉల్లేఖించారు. నష్ర అంటే చేతబడి చేయబడిన వాడి నుండి చేతబడిని నయం చేయటం. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్దేశం ఆయన ఈ పలకులు : నష్ర ఏమిటంటే దానిని అజ్ఞానులు నిర్వహించేవారు. అది ఎలాగంటే చేతబడిని నయం చేయటానికి చేతబడి చేసేవాడిని అడగటం లేదా ఇంకొక చేతబడి చేసే వాడితో చేతబడిని దాని లాంటిదానితోనే నయం చేయటం.

ఇక చేతబడిని మంత్రించటం ద్వారా, ధార్మిక దుఆల ద్వారా నయం చేయటంలో ఎటువంటి దోషం లేదు. ఇంతకు ముందు దాని ప్రస్తావన వచ్చింది మరియు దాని గురించి అల్లామా ఇబ్నె ఖయ్యిమ్ రహిమహుల్లాహ్ మరియు ఫత్హుల్ మజీద్ లో అబ్దుర్రహ్మాన్ బిన్ హసన్ రహ్మతుల్లహి అలైహి ఖుర్ఆన్, హదీసుల ఆధారాలను తెలిపారు. ఇతర ధార్మిక విధ్వాంసులు కూడా దీని గురించి ఖర్ఆన్ హదీసుల ఆధారాలు తెలిపారు.

ముస్లిములకు ప్రతీ కీడు నుండి రక్షణ భాగ్యమును కలిగించమని, వారి ధర్మమును పరిరక్షించమని మరియు వారికి అందులో పరిజ్ఞానమును ప్రసాదించమని మరియు అల్లాహ్ ధర్మమునకు విరుద్ధమైన వాటి నుండి పరిరక్షించమని అడగబడేవాడు అల్లాహ్. మరియు అల్లాహ్ తన దాసుడు, తన ప్రవక్త ముహమ్మద్ పై, ఆయన కుటుంబముపై మరియు ఆయన సహచరులపై శుభాలను, శాంతిని కురిపించుగాక.

## భార్య భర్తకు చేతబడి చేయుటం.

అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ బాజ్ రహిమహుల్లాహ్ తరుపు నుండి గౌరవనీయులైన సోదరునికి అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు. ఆ తరువాత :

మీ లెటర్ ( తారీకు వివరణ లేకుండ) అందినది. అల్లాహ్ మీకు ఋజుమార్గం చూపుగాక. మీరు మీ నవీన భార్యను సంభోగించే నిర్ణయం చేసుకున్నప్పుడు మీకు బాధ కలిగినదని మరియు మీరు ఫలాన్ వ్యక్తి వద్దకు వెళ్ళారని ఆయన మీకు ఫత్వా ఏదైతే ఇచ్చారో అది మరియు మీ మునపటి భార్య ఏదైతే చర్యకు పాల్పడినదో అది మీరు మీ నవీన భార్యను సంభోగం చేయటము నుండి ఆటంకమునకు కారణమైన విషయము తెలిసినది. మరియు ఈ విషయంలో ధర్మ ఆదేశం గురించి మాకు ప్రశ్న అడిగిన సంగతి తెలిసినది.

**సమాధానం :** మునపటి భార్య ఈ చర్యకు పాల్పడినట్లు అంగీకరించినప్పుడు లేదా ఆ విషయంలో ఆధారం ఉండి నిరూపితమైతే అటువంటప్పుడు ఆమె పెద్ద దుశ్చర్యకు పాల్పడింది. అంతే కాదు అవిశ్వాసమునకు, అపమార్గమునకు గురి అయినది. ఎందుకంటే ఆమె చర్య నిషేధిత చేతబడి. మరియు చేతబడి చేసేవాడు అవిశ్వాసమునకు పాల్పడ్డాడు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : మరియు వారు సులైమాన్ రాజ్య కాలమున,

షైతానులు పఠించే దానిని (జాల విద్యను) అనుసరించారు. సులైమాన్ సత్యతిరస్కారి కాలేదు; కానీ నిశ్చయంగా, షైతానులు సత్యాన్ని తిరస్కరించారు. వారు బాబిల్ నగరమందు, హారూత్ మారూత్, అనే ఇద్దరు దైవదూతల ద్వారా తేబడిన జాలవిద్యను ప్రజలకు నేర్పించేవారు. ఎవరికైనా ఆ విద్యను నేర్పేటప్పుడు, వారిద్దరు (దైవదూతలు) ఇలా చెప్పే వారు: "నిశ్చయంగా మేము (మానవులకు) ఒక పరీక్ష! కాబట్టి మీరు (ఈ జాలవిద్యను నేర్చుకొని) సత్యతిరస్కారులు కాకండి". అయినప్పటికీ వారు (ప్రజలు), భార్యా-భర్తలకు ఎడబాటు కలిగించే (జాలవిద్య) వారిద్దరి దగ్గర నేర్చుకునేవారు మరియు అల్లాహ్ అనుమతి లేనిదే, దాని ద్వారా ఎవరికీ ఏ మాత్రం హాని కలిగించలేరు. మరియు వారు నేర్చుకునేది, వారికి నష్టం కలిగించేదే, కాని లాభం కలిగించేది ఎంత మాత్రం కాదు. మరియు వాస్తవానికి దానిని (జాలవిద్యను) స్వీకరించే వానికి పరలోక సౌఖ్యాలలో ఏ మాత్రమూ భాగం లేదని వారికి బాగా తెలుసు మరియు వారు ఎంత తుచ్ఛమైన సొమ్ముకు బదులుగా తమను తాము అమ్ముకున్నారు! ఇది వారికి తెలిస్తే ఎంత బాగుండేది!.[15]ఈ ఆయతు చేతబడి అవిశ్వాసమని మరియు చేతబడి చేసేవాడు అవిశ్వాసపరుడని మరియు చేతబడి చేసేవాడు తమకు నష్టం కలిగించని, లాభం కలిగించని వాటిని నేర్చుకున్నారని మరియు వారి ఉద్దేశము భార్యభర్తల మధ్య దూరం చేయటమని మరియు వారి కొరకు అల్లాహ్ వద్ద ప్రళయదినమున ఎటువంటి భాగము లేదని సూచిస్తుంది. అంటే వారి కొరకు ముక్తిలో ఎటువంటి భాగం లేదు.

ప్రామాణికమైన హదీసులో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నిరూపితమైనది.

***ఆయన ఇలా సెలవిచ్చారు :***

***వినాశకరమైన ఏడు మహాపాపాల నుండి మిమ్మల్ని రక్షించుకోండి. అవి ఏమిటి ఓ ప్రవక్తా అని అడగితే ఆయన ఇలా సమాధానమిచ్చారు :***

1. ***షిర్కుబిల్లాహ్ (అల్లాహ్'కు ఇతరులను భాగస్వామ్య పర్చటం)***
2. ***చేతబడి***
3. ***అల్లాహ్ నిషేధించిన ప్రాణిని అకారణంగా హతమార్చటం***
4. ***వడ్డీ తినడం***
5. ***అనాధల సొమ్మును అన్యాయంగా తినటం***
6. ***యుద్ధం నుండి వెనుతిరిగి పారిపోవటం***
7. ***అభాగ్యురాలైన, అమాయకురాలైన మహిళలపై అపనిందలు మోపటం.***

---

[15] సూరతుల్ బఖర-ఆయతు102

అయితే నీకు మందు ఇచ్చిన వ్యక్తి స్త్రీ లాగే చేతబడి చేసేవాడని స్పష్టమయ్యింది. ఎందుకంటే అతడు చేతబడి పనులను చేతబడి చేసేవారితోనే తెలుసుకున్నాడు మరియు అతడు కూడా చాలా వ్యవహారములలో అగోచరవిషయాల జ్ఞానం తెలుసు అని వాదించి పేరుగాంచిన జ్యోతిష్కులు, పూజారులలోంచివాడు. ముస్లిం వారి నుండి జాగ్రత్తగా ఉండటం మరియు వారు అగోచర విషయముల జ్ఞానం ఉన్నదని వాదించిన విషయంలో వారిని నమ్మకుండా ఉండటం తప్పనిసరి. ఎందుకంటే దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియపరచారు : జ్యోతిష్కుడి వద్దకి వెళ్ళి అతన్ని ఏదైనా విషయం గురించి అడిగి తెలుసుకొని దాన్ని నమ్మినట్లైతే ఆ వ్యక్తి నమాజు నలభై రోజుల వరకు ఆమోదించబడదు. -- దీనిని ముస్లిం తన సహీహ్ లో ఉల్లేఖించారు. మరియు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడా ఇలా తెలియపరచారు : ఒక జ్యోతిష్యుని వద్దకు గాని యాజకుని వద్దకు గాని వచ్చి అతను చెప్పినదంతా విశ్వసించినవాడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించిన దానిని తిరస్కరించాడు.

మీకు జరిగిన దానికి మీరు పశ్చాత్తాప్పడి చింతించటం తప్పనిసరి. మరియు కమిషన్ (హైఅతుల్ అమరి బిల్ మారూఫి వన్నహి అనిల్ మున్కరి) అధ్యక్షుడికి, కోర్టు అధ్యక్షుడికి ప్రస్తావించబడిన వ్యక్తి గురించి మరియు మీ మునుపటి భార్య గురించి తెలియజేయాలి. తద్వారా కోర్టు మరియు అధికారం వారిని నిరోధించేది చేస్తాయి. మీకు ఇలాంటి సంఘటన జరిగినప్పుడు మీరు ధార్మిక పండితులను సంప్రదించాలి. తద్వారా వారు మీకు ధార్మిక వైద్యం తెలుపుతారు. అల్లాహ్ మాకు మరియు మీకు ధర్మ అవగాహనను, దానిపై నిలకడను, దానికి విరుద్ధమైన వాటి నుండి భద్రతను ప్రసాదించుగాక. నిశ్చయంగా ఆయన అమితంగా దాతృత్వం గలవాడు మరియు ఔదార్యుడు.

***మీ పై అల్లాహ్ శాంతి, కారుణ్యము, శుభాలు కురిపించుగాక.***

## చేతబడి చేసేవారిని, గారడి చేసేవారిని అడగటం యొక్క ధర్మాదేశం:

**ప్రశ్న : *రియాద్ నుండి ఒక సోదరుడు : సాద్ ఐన్ బా ఈ విధంగా ప్రశ్నిస్తున్నాడు :***

యమన్ యొక్క కొన్ని ప్రాంతములలో కొందరు వ్యక్తులున్నారు. వారు సయ్యిద్ లు అని పిలువబడుతారు. వారు ధర్మమునకు విరుద్ధమైన విషయములను తీసుకొస్తున్నారు. ఉదాహరణకి గారడి, తదితర విషయాలు. వారు ప్రజలకు నయం కాని రోగములను నయం చేసే సామర్ధ్యము తమకు ఉన్నదని వాదిస్తున్నారు. మరియు కత్తులతో తమ స్వయమును గాయపరచుకుని లేదా తమ నాలుకలను కత్తిరించి ఎటువంటి నష్టం కలగకుండా వాటిని యదావిదిగా అతికించి దానిపై ఆధారం చూపుతున్నారు. వీరిలో నుండి కొంతమంది నమాజు చదివేవారు ఉన్నారు మరికొందరు నమాజులు చదవనివారు ఉన్నారు. ఇలాగే

వారు తమ స్వయం కొరకు ఇతర వంశములో వివాహం చేసుకోవటానికి సమ్మతంగా భావిస్తారు. మరియు తమ వంశంలో వివాహం చేసుకోవటమును ఎవరికీ ఇష్టపడరు. రోగుల కొరకు వారు దుఆ చేసేటప్పుడు ఓ అల్లాహ్, ఓ ఫులాన్ వ్యక్తి అతడు వారి పూర్వీకులలోంచి ఒకడు అని పలుకుతారు. పూర్వ దినములలో ప్రజలు వారిని పెద్దవారిగా భావించేవారు మరియు వారు వారిని అసాధారణ వ్యక్తులుగా, అల్లాహ్ కు దగ్గర వారిగా పరిగణించేవారు, అంతేకాదు వారిని అల్లాహ్ వ్యక్తులని పిలిచేవారు. ఇప్పుడు వారిలోని ప్రజలు విభజించబడ్డారు. వారిలో కొందరు యువకులు మరియు కొంతమంది విద్యావంతులచే వ్యతిరేకించబడ్డారు మరియు వారిలో కొందరు వృద్ధులు మరియు విద్యావంతులు వారిని అంటిపెట్టుకుని ఉన్నారు. ఈ విషయంలో వాస్తవమును తెలియజేయమని మీతో మేము కోరుతున్నాము.

**జవాబు :** వీరందరు మరియు వారిలాంటివారు అందరు దుశ్చర్యలు, తప్పుడు చర్యలు గల సూఫీలలోంచివారు. మరియు వారు కూడా దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియపరచిన జ్యోతిష్కుల్లోంచివారు : జ్యోతిష్కుడి వద్దకి వెళ్ళి అతన్ని ఏదైనా విషయం గురించి అడిగి తెలుసుకొని దాన్ని నమ్మినట్లైతే ఆ వ్యక్తి నమాజు నలభై రోజుల వరకు ఆమోదించబడదు. మరియు ఇది వారు తమకు అగోచరవిషయముల గురించి జ్ఞానం ఉన్నదని వాదించటం వలన, వారు జిన్నులకు సేవ చేయటం వలన మరియు వారిని ఆరాధించటం వలన మరియు వారు రకరకాల చేతబడి కార్యాలు చేయటం వలన వారు ప్రజలను మోసమునకు గురి చేయటం వలన, దాని గురించి అల్లాహ్ మూసా, ఫిర్ఔన్ సంఘటనలో ఇలా తెలియపరచాడు : (మూసా) అన్నారు : "(ముందు) మీరే విసరండి!" వారు (తమ కర్రలను) విసిరి, ప్రజల చూపులను మంత్రముగ్ధం చేస్తూ వారికి భయం కలిగించే ఒక అద్భుతమైన మాయాజాలాన్ని ప్రదర్శించారు.[16]కావున వారి వద్దకు రావటం మరియు వారిని అడగటం సమ్మతం కాదు. ఈ హదీసు వలన మరియు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి వాక్కు వలన : ఒక జ్యోతిష్యుని వద్దకు వచ్చి అతను చెప్పినదంతా విశ్వసించినవాడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించిన దానిని తిరస్కరించాడు. వేరే పదాలలో ఇలా ఉన్నది : ఒక జ్యోతిష్యుని వద్దకు గాని యాజకుని వద్దకు గాని వచ్చి అతను చెప్పినదంతా విశ్వసించినవాడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించిన దానిని తిరస్కరించాడు.

ఇక వారు అల్లాహేతరులను వేడుకోవటం, అల్లాహేతరులను సహాయం కోసం అర్థించటం లేదా వారి ఈ వాదన తమ తాతముత్తాతలకు, తమ పూర్వీకులకు విశ్వంలో అధికారము చెలాయించే హక్కు ఉన్నదని

---

[16] *సూరతుల్ ఆరాఫ్ 116'ఆయతు.*

లేదా రోగులకు నయం చేసే సామర్ధ్యం వారికి ఉన్నదని లేదా వారి మరణం తరువాత లేదా పరోక్షంగా వారు దుఆలను స్వీకరిస్తారని ఇవన్నీ అల్లాహ్ పట్ల అవిశ్వాసమును కనబరచటం మరియు పెద్ద షిర్క్ లో వస్తాయి. వారిని నిరాకరించటం, వారి వద్దకు వెళ్ళకుండా ఉండటం, వారిని అడగకుండా ఉండటం, వారిని నమ్మకుండా ఉండటం తప్పనిసరి. ఎందుకంటే వారూ ఈ కార్యాలలో పూజారుల, జ్యోతిష్కుల మరియు ముష్రికుల చర్యలను సమీకరించారు. వారు అల్లాహేతరులైన జిన్నులు, మృతులను మరియు తమ తాతముత్తాతలు, తమ పూర్వీకులని చెప్పుకునే వారైన లేదా ఇతర జనులకు విలాయత్ మరియు కరామత్ లు ఉన్నవని వాదించే వారైనా వారు వారిని ఆరాధించేవారు, సహాయం కోసం అర్ధించేవారు మరియు సహాయం చేయమని వేడుకునేవారు. అంతేకాదు ఇవన్ని పరిశుద్ధ ధర్మములో ద్వేషింపబడిన జ్యోతిష్కుల, పూజారుల, గారడి చేసేవారి చర్యల్లోంచివి.

ద్వేషింపబడిన చర్యలు వారు తమ స్వయమును కత్తులతో గాయం చేసుకోవటం లేదా తమ నాలుకలను కోసుకోవటం ఇవన్ని ప్రజలముందు కనికట్టు లాంటివి. ఇవన్ని నిషేధిత చేతబడి రకాల్లోంచివి. ఇవి నిషేధితమైనవని వాటి నుండి జాగ్రత్తపడాలని ఇంతకు ముందే ఖుర్ఆన్ హదీసుల ఆధారాలు వచ్చి ఉన్నవి. వీటితో మోసపోవటం ఒక బుద్ధిమంతుడికి తగదు. ఇది అల్లాహ్ ఏదైతే ఫిర్ఔన్ మాంత్రికుల గురించి తెలియపరచాడో ఆ కోవకు చెందినది : అవి వారి మంత్రశక్తి వలన ఆయనకు పరిగెడుతున్నట్లు అనిపించినవి.[17]వీరందరు చేతబడికి, గారడికి, జ్యోతిష్కముకు, పెద్ద షిర్కుకు, అల్లాహేతరులను ఆపదను తొలగించమని సహాయం అర్ధించటంకు, అల్లాహేతరులను సహాయంచేయమని వేడుకోవటంకు, అగోచర విషయముల జ్ఞానం ఉన్నదని వాదించటమునకు, విశ్వము యొక్క జ్ఞానములో అధికారము చెలాయించటమునకు మధ్య సమీకరించారు. ఇవి పెద్ద షిర్క్, బహిర్గత అవిశ్వాసపు చాలా రకాల్లోంచివి మరియు అల్లాహ్ నిషేధించిన గారడి చర్యల్లోంచివి మరియు అల్లాహ్ కు తప్ప ఎవరికి తెలియని అగోచరజ్ఞానము ఉన్నదని వాదించటంలోంచిది. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : వారితో అను: ఆకాశాలలోను మరియు భూమిలోను ఉన్న అగోచర విషయజ్ఞానం గలవాడు అల్లాహ్ తప్ప మరొకడు లేడు. వీరి స్థితిని తెలుసుకునే ముస్లిములందరిపై అనివార్యమయ్యేదిమిటంటే వీరిని తిరస్కరించాలి, వీరి చెడు చర్యలను బహిరంగపరచాలి మరియు అసహ్యకరమైనవని తెలియపరచాలి మరియు వారి వ్యవహారమును పాలకులకు చేరవేయాలి.[18]

---

[17] *సూరతు తాహా -66వ ఆయతు*

[18] *సూరతు నమ్ల్ -ఆయతు 65*

ఈ విషయములు ఇస్లామీయ దేశాలలో జరిగినప్పుడు వారు ధర్మ పరంగా అర్హులైన శిక్షలను వారికి కలిగించాలి వారి కీడును అణచివేయటానికి మరియు వారి దుష్చర్యల నుండి, వారి మోసము నుండి ముస్లిములకు మద్దతుగా.

మరియు అల్లాహ్ భాగ్యమును కలిగించేవాడు.

## జిన్నుల సహాయం తీసుకునే నాటు వైద్యుని వద్ద వైద్యం చేసుకోవటం.

**ప్రశ్న :** ఇక్కడ కొంతమంది నాటు వైద్యం ద్వారా వైద్యం చేసుకునేవారు దీనిని వారు నాటు వైద్యం అంటున్నారు. నేను వారి వద్దకు వచ్చినప్పుడు అంటే నాటు వైద్యుని వద్దకు వచ్చినప్పుడు అతడు నాతో ఇలా పలికేవాడు : నీవు నీ పేరు మరియు నీ తండ్రి పేరు రాసి నాకిచ్చి రేపు నా వద్దకు రా. ఆ వ్యక్తి మరుసటి రోజు అతని వద్దకు వెళ్ళితే అతడు అతనితో ఇలా పలుకుతాడు : నీకు ఫలా రోగం సంభవించినది. ఇలా ఇలా చేస్తే నీకు నయమవుతుంది. ఆ వైద్యుడు వైద్యంలో అల్లాహ్ కలాంను (ఖుర్ఆన్ ఆయతులను) ఉపయోగిస్తున్నాడు అని వారిలో ఒకరు చెప్పారు. ఇలాంటి వారి విషయంలో మీ అభిప్రాయం ఏమిటి ?. వారి వద్దకు వెళ్ళేవిషయంలో ఆదేశం ఏమిటి ?. సీన్ ఐన్ గైన్. హాయిల్ పట్టణం.

**జవాబు :** ఎవరైతే వైద్యం చేయటంలో ఈ విధమైన చర్యకు పాల్పడుతాడో అతడు జిన్నుల సేవ తీసుకుంటున్నాడని మరియు అగోచర విషయాల జ్ఞానం ఉన్నదని వాదించేవాడని ఒక ఆధారం. కావున అతని వద్ద వైద్యం చేయించుకోవటం సమ్మతం కాదు. అలాగే అతని వద్దకు వెళ్ళటం, అతనిని అడగటం సమ్మతం కాదు. ఎందుకంటే ఈ విధమైన జనుల విషయం గురించి దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఈ పలుకులు కలవు : జ్యోతిష్కుడి వద్దకి వెళ్ళి అతన్ని ఏదైనా విషయం గురించి అడిగి తెలుసుకొని దాన్ని నమ్మినట్లైతే ఆ వ్యక్తి నమాజు నలభై రోజుల వరకు ఆమోదించబడదు. ముస్లిం తన సహీహ్ లో ఉల్లేఖించారు. జ్యోతిష్కుల వద్దకు, పూజారుల వద్దకు, చేతబడి చేసేవారి వద్దకు వెళ్ళటం విషయంలో వారింపు మరియు వారిని అడగటం గురించి, వారిని నమ్మటం గురించి వారింపు చాలా హదీసులలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నిరూపితమైనది. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు : ఒక జ్యోతిష్యుని వద్దకు వచ్చి అతను చెప్పినదంతా విశ్వసించినవాడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించిన దానిని తిరస్కరించాడు. కంకరు రాళ్ళను లేదా గవ్వలను విసిరి లేదా నేలపై గీతలను గీసి లేదా రోగి పేరు, అతని తల్లి పేరు, అతని బంధువుల పేర్లను అడిగి అగోచర విషయాల గురించి జ్ఞానం ఉన్నదని వాదించే వారందరు ఇవన్ని చర్యలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అడగటం నుండి, విశ్వసించటం నుండి వారించిన జ్యోతిష్కుల, పూజారుల చర్యలపై సూచిస్తున్నవి.

వారి నుండి, వారిని అడగటం నుండి మరియు వారి వద్ద వైద్యం చేయించుకోవటం నుండి జాగ్రత్తగా ఉండటం తప్పనిసరి. ఒకవేళ వారు ఖుర్ఆన్ ద్వారా వైద్యం చేస్తున్నామని వాదించినా సరే. ఎందుకంటే అది అసత్యపరులు, దగా చేసేవారు, మోసం చేసే ప్రజల అలవాట్లు. వారు పలుకుతున్న మాటలలో వారిని నమ్మటం సరికాదు. వారిలో ఏ ఒక్కరినైనా గుర్తించిన వారిపై అనివార్యమయ్యేదేమిటంటే అతని విషయమును తీర్పునిచ్చే నాయకుల, పాలకుల వద్దకు మరియు ప్రతీ పట్టణంలోని కేంద్రాలకు చేరవేసి వారిపై అల్లాహ్ ఆదేశం ప్రకారం తీర్పు నిచ్చేటట్లు చేయాలి. మరియు ముస్లిములు వారి కీడు నుండి, వారి చెడు నుండి మరియు వారు ప్రజల సంపదలను చెడు మార్గముల ద్వారా తినటం నుండి భద్రంగా ఉండాలి.

అల్లాహ్ తోనే సహాయం తీసుకోబడును. పుణ్యాలను చేసే భాగ్యము మరియు చెడు నుండి భద్రంగా ఉండే శక్తి అల్లాహ్ తో మాత్రమే.

## చేతబడికి ధర్మపరంగా వైద్యం:

**ప్రశ్న :** ధార్మిక పండితుడు చెప్పటం నేను విన్నాను ఆ వ్యక్తి విషయంలో ఎవరైతే తనకు చేతబడి చేయబడినదని భావిస్తున్నాడో అతడు ఏడు రేగు పండు ఆకులను తీసుకుని వాటిని ఒక బొక్కిన నీటిలో వేసి దానిపై రెండు సూరాలు : సూరతుల్ ఫలఖ్, సూరతున్నాస్ మరియు ఆయతుల్ కుర్సీ, సూరతుల్ కాఫిరూన్ మరియు అల్లాహ్ వాక్కు "వమా ఉన్జిల అలల్ మలకైని బిబాబిల హారూత వ మారూత్"[19]మరియు సూరతుల్ ఫాతిహ చదవాలి. ఇది ఎంత వరకు సరైనది ? . మరియు తనకు చేతబడి చేయబడినది అని భ్రమ పడేవాడు ఏమి చేయాలి ?. మీరు మాకు లాభం చేకూర్చండి అల్లాహ్ మీకు లాభం చేకూరుస్తాడు.

**సమాధానం :** చేతబడి ఉనికిలో ఉన్నదనటంలో సందేహం లేదు. మరియు దానిలో కొన్ని ఊహాత్మకం. మరియు అది వాటిల్లుతుంది మరియు అల్లాహ్ అనుమతితో ప్రభావం చూపుతుంది. ఎలాగైతే అల్లాహ్ చేతబడి చేసేవారి విషయంలో తెలియపరచాడో : వారు సులైమాను రాజ్యంలోని షైతానులు అవలంభించిన విషయాల వెనుకపడ్డారు. అసలు సులైమాను ఎన్నడూ అవిశ్వాసానికి ఒడిగట్టలేదు, ఈ అవిశ్వాస పోకడ అసలు షైతానులదే. వారు ప్రజలకు చేతబడిని నేర్పేవారు. వారు బాబిలోనియాలో హారూత్, మారూత్ అనే ఇద్దరు దైవదూతలపై అవతరింపజేయబడిన విద్య వెంటపడ్డారు. ''మేము ఒక పరీక్ష వంటివారం. నువ్వు మాత్రం అవిశ్వాసానికి పాల్పడకు'' అని (స్పష్టంగా) చెప్పనంతవరకూ వారు (ఇద్దరూ) ఎవరికీ ఆ విద్యను

[19] *సూరతుల్ బఖర-ఆయతు102*

నేర్పేవారు కూడా కాదు. అంటే ఇద్దరు దూతలు అయినప్పటికీ జనులు వారి దగ్గర భార్యాభర్తలను విడగొట్టే విద్యను నేర్చుకునేవారు. ఎంత చేసినా వారు అల్లాహ్ అనుమతి లేకుండా ఆ చేతబడి ద్వారా ఎవరికీ ఎలాంటి కీడు కలిగించలేరు సుమా! చేతబడి ప్రభావం చూపుతుంది. కాని అది అల్లాహ్ ఇష్టపూర్వకంగా జరుగుతుంది. ఏదైన జరిగితే అది అల్లాహ్ తీర్పుతో ఆయన విధివ్రాతతో మాత్రమే జరుగును. అయితే ఈ చేతబడికి ఒక నివారణ ఉంది. మరియు దానికి మందూ ఉంది. అది దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై కూడా వాటిల్లినది. కాని అల్లాహ్ ఆయనను దాని నుండి ముక్తిని ప్రసాదించి ఆయనను దాని కీడు నుండి రక్షించాడు. మరియు మాంత్రికుడు చేసిన దానిని వారు కనుగుని తీసి నాశనం చేశారు. అల్లాహ్ తన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను దాని నుండి ఉపశమనం కలిగించాడు. ఈ విధంగా మాంత్రికుడు చేసినది ఏదైతే దారములను ముడి వేయటం లేదా మేకులను ఒకదానితో ఒకటి కలిపి కట్టివేయటం లేదా వేరేవి లభించినప్పుడు వాటిని నాశనం చేయాలి. ఎందుకంటే మాంత్రికుల పని ఏమిటంటే వారు తమ దుర ఉద్దేశాల కొరకు ముడులలో ఊదుతారు మరియు వాటిపై కొడుతారు. ఒక్కొక్కసారి అల్లాహ్ ఇష్టపూర్వకంగా వారు తలచుకున్నది పూర్తవుతుంది. ఒక్కొక్కసారి అది నిర్వీర్యమవుతుంది. కావున మన ప్రభువు ప్రతీది చేసే సామర్థ్యము కలవాడు. ఆయన పరిశుద్ధుడు మరియు మహోన్నతుడు. కొన్నిసార్లు ఖుర్ఆన్ పఠనం ద్వారా చేతబడి యొక్క వైద్యం చేయబడును. అది చేతబడి చేయబడిన వ్యక్తి మతిస్తిమితం సరిగా ఉండి స్వయంగా చదువుకున్నా సరిపోతుంది. కొన్నిసార్లు ఇతరులు ఖుర్ఆన్ చదివి అతని హృదయంపై లేదా అతని శరీర ఇతర భాగంపై ఊదుతారు. అతనిపై సూరతుల్ ఫాతిహా, ఆయతుల్ కుర్సీ, సూరతుల్ ఇఖ్లాస్, సూరతుల్ ఫలఖ్, సూరతున్నాస్ మరియు సూరతుల్ అల్ రాఫ్ మరియు సూరతు తాహా నుండి తెలిసిన చేతబడికి సంబంధించిన ఆయతులను చదువుతారు. సూరతుల్ అల్ రాఫ్ లోని ఆయతులు :

మేము మూసాకు : నీ చేతి కర్రను విసురు అని ఆదేశించాము. అప్పుడది వారి కనికట్టు విన్యాసాలను మింగేయసాగింది. ఈ విధంగా సత్యం తేటతెల్లమయింది. వారు చేసినదంతా అసత్యంగా మిగిలిపోయింది. వారు ఓడిపోయి, పరాభవంపాలై వెనుతిరిగారు.[20]

సూరతు యూనుస్ నుండి అల్లాహ్ వాక్కు : ఆరితేరిన మాంత్రికులందరినీ నా ముందు హాజరుపరచండి అని ఫిర్ఔన్ ఆదేశించాడు. మాంత్రికులు వచ్చినప్పుడు మీరు పడవేయాలనుకున్న వాటిని పడవెయ్యండి అని మూసా వారితో అన్నారు. వారు పడవేయగానే మాంత్రికులతో మూసా ఇలా అన్నారు మీరు తెచ్చినది మంత్రజాలం. అల్లాహ్ దానిని మిథ్యగా చేసి చూపిస్తాడు. అల్లాహ్ ఇలాంటి కల్లోల జనకుల పనిని చక్కబడనివ్వడు. అపరాధులకు మింగుడపడకపోయినాసరే అల్లాహ్ తన ఆదేశాల ద్వారా సత్యాన్ని సత్యంగా నిరూపిస్తాడు.[21]

సూరతు తాహా నుండి అల్లాహ్ వాక్కు : వారు ఓ మూసా ముందు నువ్వైనా పడవెయ్యి లేదా ముందు మేమైనా పడవేస్తాము అని అన్నారు. ఆయన ఇలా పలికారు పరవాలేదు ముందు మీరే పడవెయ్యండి. అప్పుడు వారి త్రాళ్లు, వారి కర్రలు వారి మంత్ర శక్తిచే పరిగెత్తుతున్నట్లు ఆయనకు తలపించాయి. అప్పుడు మూసా మనసులోనే భయపడ్డాడు. అప్పుడు మేమిలా అన్నాము : నువ్వు ఏమాత్రం భయపడకు. నిశ్చయంగా నీదే పైచేయి అవుతుంది. నీ కుడి చేతిలో ఉన్న దానిని పడవేయి. అది వాళ్ల మాయాజాలాన్ని ఇట్టే మింగేస్తుంది. వాళ్లు కల్పించిందంతా మాంత్రికుల జిమ్మిక్కు మాత్రమే. మాంత్రికుడు ఏవిధంగా వచ్చినా సఫలీకృతుడు కాలేడు.[22]

మరియు సూరతుల్ కాఫిరూన్ చివరి వరకు, ఖుల్ హువల్లాహు అహద్, ఖుల్ అఊజుబి రబ్బిల్ ఫలఖ్, ఖుల్ అఊజుబి రబ్బిన్నాస్ కూడా చదవాలి. సూరతుల్ ఇఖ్లాస్, సూరతుల్ ఫలఖ్, సూరతున్నాస్ ను మూడు సార్లు చదవటం ఉత్తమం. ఆ తరువాత అతని కొరకు షిఫా కలగాలని దుఆ చేయాలి. అల్లాహుమ్మ రబ్బన్నాస్' అజ్ హిబిల్ బాస్' వష్ఫి అంతష్షాఫీ 'లా షిఫాఅ ఇల్లా షిఫాఉక షిఫా అన్ లా యుగాదిరు సఖమా'. దీనిని మూడు సార్లు చదివాలి. మరియు అతను ఇలా మంత్రించాలి : అల్లాహ్ నామముతో నేను నీపై మంత్రిస్తున్నాను నీకు బాధ కలిగించే ప్రతీ వస్తువు నుండి మరియు ప్రతీ ప్రాణి యొక్క, అసూయ చెందే కళ్ళ యొక్క కీడు నుండి. అల్లాహ్ నీకు నయం చేయుగాక. అల్లాహ్ నామముతో నీకు నేను

---

*[20] సూరతుల్ బఖర-ఆయతు 102*

*[21] సూరతుల్ అల్ రాఫ్ 117 నుంచి 119 వరకు ఆయతులు.*

*[22] సూరతు యూనుస్ 79 - 82 ఆయతులు.*

మంత్రిస్తున్నాను. దీనిని మూడు సార్లు చదవాలి. మరియు అతనికి నయం అవటం కొరకు మరియు ఆరోగ్యం కొరకు దుఆ చేయాలి. మరియు తన మంత్రించటంలో ఇలా చదివినా మంచిది : అల్లాహ్ యొక్క పరిపూర్ణ పదాలతో ఆయన సృష్టించిన వాటి కీడు నుండి నేను నీ కొరకు శరణు వేడుకుంటున్నాను. మరియు దీనిని మూడుసార్లు చదవాలి.[23]

ఇవన్నీ ప్రయోజనకరమైన మందుల్లోంచివి. ఒక వేళ ఈ మంత్రమును, దుఆను నీటిలో చదివి ఆ తరువాత చేతబడి చేయబడిన వ్యక్తి అందులో నుంచి త్రాగాలి. మిగిలిన నీటితో స్నానం చేయాలి. ఇది అల్లాహ్ ఇష్టపూర్వకంగా వైద్యం మరియు ఆరోగ్యం యొక్క కారకాల్లోంచి అవుతుంది. ఒకవేళ నీటిలో ఏడు పచ్చని రేగు ఆకులను నూరిన తరువాత వేసినా అది కూడా వైద్యం యొక్క కారకాల్లోంచి అవుతుంది. మరియు ఇలా చాలా సార్లు చేయటం జరిగింది. అల్లాహ్ దాని ద్వారా ప్రయోజనం కలిగించాడు. మరియు మేము చాలా మంది ప్రజలకు చేశాము. అల్లాహ్ దానితో వారికి ప్రయోజనం కలిగించాడు. కావున ఈ మందు చేతబడి చేయబడిన వారికి ప్రయోజనకరమైనది. ఇదేవిధంగా ఈ మందు తన భార్య నుండి ఆపబడిన వ్యక్తికి ప్రయోజనం కలిగిస్తుంది. ఎందుకంటే కొంతమంది అతనిని అతని భార్య నుండి ఆపివేస్తారు. అతడు ఆమెతో సంభోగించలేడు. అతడు ఈ మంత్రము ఉపయోగించినప్పుడు ఈ మందు అల్లాహ్ ఇష్టపూర్వకంగా అతనికి ప్రయోజనం కలిగిస్తుంది. అతను స్వయంగా చదివినా లేదా ఇతరులు అతనిపై చదివినా లేదా దానిని నీటిలో ఊది ఆ తరువాత ఆ నీటిలో నుంచి త్రాగి మిగిలిన దానితో స్నానం చేసినా సరిపోతుంది. ఇదంతా అల్లాహ్ ఇష్టపూర్వకంగా చేతబడి చేయబడినవారికి మరియు తన భార్య నుండి ఆపబడిన వారికి ప్రయోజనం కలిగించును. ఇవి కారకాలు. మరియు అల్లాహ్ సుబహానహు వతఆలా ఒక్కడే నయం చేసేవాడు. మరియు ఆయన ప్రతీది చేసే సామర్ధ్యం కలవాడు. ఆయన చేతిలోనే వైద్యము, రోగము కలవు. ప్రతీది ఆయన నిర్ణయంతో, ఆయన విధివ్రాతతో జరుగుతుంది. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహీహ్ హదీసు ఇలా ఉన్నది ఆయన ఇలా సెలవిచ్చారు : అల్లాహ్ ఏ రోగమును దించినా దానితో పాటు దాని వైద్యమును దించుతాడు. దాన్ని కొందరు తెలుసుకుంటారు మరియు కొందరు తెలుసుకోరు.

మరియు ఇది అల్లాహ్ సుబహానహు వతఆలా అనుగ్రహము. అల్లాహ్ సన్మార్గము వైపునకు భాగ్యము కలిగించేవాడు మరియు మార్గదర్శకం చేసేవాడు.

---

*[23] సూరతు తాహా 65 - 69వ ఆయతులు*

## మానవునిలో జిన్ను ప్రవేశం విషయంలో వాస్తవము యొక్క స్పష్టత మరియు దానిని నిరాకరించే వారిపై ఖండన.

స్తుతులన్నీ అల్లాహ్ కొరకే, దైవ ప్రవక్త పై, ఆయన కుటుంబము పై, ఆయన అనుచరుల పై, ఆయన మార్గమును అనుసరించిన వారిపై శుభాలు, శాంతి కురియుగాక.

అమ్మా బాదు : ఈ సంవత్సరం అంటే 1407 హిజ్రీ సంవత్సరం షాబాన్ నెలలో కొన్ని స్థానిక వార్తాపత్రికలు, ఇతర పత్రికలు, కొన్ని జిన్నులు - వారు రియాదులో కొంతమంది ముస్లిం స్త్రీలను వేదించారు - తాము ఇస్లాం స్వీకరించిన ప్రకటన నుండి లభించిన సంక్షిప్తమైన, దీర్ఘమైన సమాచారమును నా ముందు తీసుకురావటం జరిగింది. రియాదులో నివసించే అబ్దుల్లాహ్ బిన్ ముష్రిఫ్ అల్ అమ్రీ జిన్ను పట్టిన స్త్రీ పై ఖుర్ఆన్ పారాయణం చేసి, జిన్నుతో సంభాషించి అతనిని అల్లాహ్ గురించి గుర్తు చేసి, అతనికి హితబోధన చేసి, హింస నిషేధమని, పెద్ద పాపము అని అతనికి తెలియపరిచి అతనిని ఇస్లాం వైపునకు ఆహ్వానించిన తరువాత ఆయన ముందు జిన్ను ఇస్లాం స్వీకరించినట్లు ప్రకటించింది. ఎందుకంటే జిన్ను తాను బౌద్ధ మతానికి చెందిన వానిగా కాఫిర్ గా ఆయనకు చెప్పింది. మరియు అతనిని ఆమె శరీరం నుండి వెలుపలికి రమ్మని ఆయన పిలిచారు. అప్పుడు జిన్ను ఆయన మాటను అంగీకరించింది. మరియు అబ్దుల్లాహ్ యందు తాను ఇస్లాం స్వీకరించినట్లు ప్రకటించింది. ఆ తరువాత అబ్దుల్లాహ్ మరియు ఆ స్త్రీ సంబంధీకులు జిన్ను ఇస్లాం స్వీకరించిన ప్రకటనను నేను వినటానికి ఆ స్త్రీను తీసుకుని నా వద్దకు హాజరు కావాలని అనుకున్నారు. అప్పుడు వారు నా వద్దకు వచ్చారు. అప్పుడు నేను అతడిని (జిన్నుని) ఆమెలో ప్రవేశించటానికి గల కారణములను అడిగాను. అది కారణములు చెప్పింది. అతడు స్త్రీ భాషలోనే మాట్లాడాడు. కాని అది పురుషుని మాట, స్త్రీ మాట కాదు. మరియు ఆమె నా ప్రక్కను ఉంచినటువంటి కుర్చీపై కూర్చుని ఉంది. మరియు ఆమె సోదరుడు, సోదరి, అబ్దుల్లాహ్ బిన్ ముష్రిఫ్ మరియు కొందరు పెద్దలు దీనిని చూస్తున్నారు మరియు జిన్ను మాటలను వింటున్నారు. అతను తన ఇస్లాంను బహిరంగంగా ప్రకటించాడు. మరియు తాను భారతీయ బౌద్ధుడని తెలియపరచాడు. అప్పుడు నేను అతనిని హితోపదేశం చేశాను మరియు అల్లాహ్ భీతి గురించి మరియు ఈ స్త్రీ నుండి వెలుపలికి రమ్మని, ఆమెను హింసించటం నుండి దూరంగా ఉండమని అతనికి తాకీదు చేశాను. దానికి అతను నాకు ఇలా సమాధానమిస్తూ ఇలా పలికాడు : నాకు ఇస్లాం అంటే నమ్మకం ఉంది. అల్లాహ్ అతనికి ఇస్లాం వైపు మార్గదర్శకం చేసిన తరువాత తన జాతివారికి ఇస్లాం వైపు పిలవమని అతనికి నేను తాకీదు చేశాను. అప్పుడు అతను మంచి గురించి వాగ్దానం చేశాడు. మరియు స్త్రీని వీడాడు. అతను పలికిన చివరి మాట : అస్సలాము అలైకుమ్. ఆ తరువాత ఆ మహిళ తన సాధారణ భాషలో మాట్లాడింది. మరియు ఆమె తన అలసట నుండి సురక్షితంగా మరియు సౌకర్యవంతంగా అనిపించింది. ఆ తరువాత ఆమె ఒక నెల తరువాత లేదా ఇంకా ఎక్కువ

దినముల తరువాత తన సోదరసోదరణీలతో, తన మావయ్యతో కలిసి నా వద్దకు వచ్చింది. మరియు ఆమె బాగానే ఉందని, ఆరోగ్యంగా ఉందని మరియు అల్హమ్దులిల్లాహ్ అతడు తన వైపుకు మరల రాలేదని నాకు చెప్పింది. మరియు ఆమెతో అతను ఉన్నప్పుడు ఆమె ఎలాంటి అనుభూతిని కలిగి ఉందని ఆమెతో నేను అడిగాను. అప్పుడు ఆమె తాను ధర్మానికి విభిన్నమైన దిగజారిన ఆలోచనలను కలిగి ఉండేదని మరియు బౌద్ధమతం వైపు మరలుతున్నట్లు ఉండేదని మరియు ఆ ధర్మ పుస్తకముల గురించి తెలుసుకోవాలని ఉండేదని సమాధానమిచ్చింది. అల్లాహ్ ఆమెను అతని నుండి ముక్తి కలిగించిన తరువాత ఈ ఆలోచనలు ఆమె నుండి తొలగిపోయినవి. మరియు ఆమె ఈ విచలనమైన ఆలోచనల నుండి దూరమై తన మునుపటి స్థితి వైపు మరలినది. గౌరవనీయులైన అలీ అత్తంతావీ గారి గురించి ఆయన ఈ విధమైన సంఘటనలు జరగటమును ఖండించారని మరియు ఇది అసత్యమని, అబద్ధమని మరియు ఆ మహిళతో రికార్డ్ చేయబడిన మాటలు కావచ్చని ఆమె వాటిని మాట్లాడలేదని అన్నారని నాకు సమాచారం అందింది. మరియు నేను ఆయన మాటలు రికార్డ్ చేయబడిన క్యాసిట్ ను కోరాను. మరియు ఆయన ప్రస్తావించిన మాటలను దాని నుండి తెలుసుకున్నాను. నేను జిన్నుతో కొన్ని ప్రశ్నలు అడిగినప్పటికి అతను వాటికి సమాధానమిచ్చినప్పటికి ఇది రికార్డ చేయబడినదని ఆయన పర్యాలోచన నుండి చాలా ఆశ్చర్యపోయాను. ఇది వికారమైన తప్పులలో ఒకటి మరియు అసత్యమైన పర్యాలోచన. మరియు ఆయన మాటలలో ఈ వాదన కూడా ఉన్నది జిన్నులు మానవుని చేతిపై ఇస్లాం స్వీకరించటం సులైమాన్ అలైహిస్సలాం గాథలో అల్లాహ్ వాక్కుకు వ్యతిరేకం. మరియు నా తరువాత మరెవ్వరికీ లభించనటువంటి సామ్రాజ్యాన్ని నాకు ప్రసాదించు.[24]ఇది కూడా ఆయన తరుపు నుండి జరిగిన ఇంకో తప్పు మరియు తప్పుడు ఆలోచన అనటంలో ఎటువంటి సందేహం లేదు. అల్లాహ్ ఆయనకు సన్మార్గం చూపించు గాక. కావున జిన్నులు మానవుని చేతిపై ఇస్లాం స్వీకరించటం సులైమాన్ అలైహిస్సలాం దుఆకు వ్యతిరేకం కాదు. వాస్తవానికి జిన్నుల్లోంచి ఒక పెద్ద సమూహం దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేతిపై ఇస్లాం స్వీకరించింది.

నిశ్చయంగా అల్లాహ్ దీనిని సూరతుల్ అహ్ఖాఫ్ మరియు సూరతుల్ జిన్న్ లో స్పష్టపరచాడు. మరియు సహీహైన్ లో అబూహురైరా రజియల్లాహు అన్హు నుండి దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హదీసు ద్వారా నిరూపితమైనది - ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు : నిశ్చయంగా ఒక షైతాను నా ముందు ప్రత్యక్షమయ్యాడు. అతడు నా నమాజును భంగపరచటానికి ప్రయత్నించాడు. కాని అల్లాహ్ అతనిని నా ఆధీనంలో చేశాడు. అప్పుడు నేను అతనిని నెట్టివేశాను. మరియు తెల్లవారగానే మీరు అతడిని చూడటానికి నేను అతడిని మస్జిదు స్తంభాలలో నుంచి ఒక స్తంభమునకు కట్టివేయదలచాను. సోదరుడు సులైమాన్ అలైహిస్సలాం ఈ పలుకులు నాకు గుర్తుకు వచ్చాయి : ఓ నా ప్రభూ! నన్ను క్షమించు, నా

---

[24] *సూరతు సాద్ 35 ఆయతు*

తరువాత మరెవ్వరికీ లభించనటువంటి సామ్రాజ్యాన్ని నాకు ప్రసాదించు.[25]అల్లాహ్ అతడిని అవమానమునకు గురిచేసి గెంటివేశాడు. ఇవి బుఖారీ పదాలు మరియు ముస్లిం పదాలు : నిశ్చయంగా గడిచిన రాత్రి బలిష్టుడైన జిన్ను నా నమాజును భంగపరచటానికి నాపై దాడి చేయసాగాడు. నిశ్చయంగా అల్లాహ్ అతడిని నా ఆదీనంలో చేశాడు. అప్పుడు నేను గట్టిగా అతని గొంతు నొక్కాను. అప్పుడు నేను అతడిని తెల్లవారితే మీరందరు లేదా మీలోని ప్రతి ఒక్కరు చూడటానికి మస్జిదు స్తంభములలో నుంచి ఒక స్తంభమునకు కట్టివేయదలచాను. ఆ తరువాత నేను నా సోదరుడు సులైమాన్ యొక్క ఈ మాటలను గుర్తు చేసుకున్నాను : ఓ నా ప్రభూ! నన్ను క్షమించు, నా తరువాత మరెవ్వరికీ లభించనటువంటి సామ్రాజ్యాన్ని నాకు ప్రసాదించు.[26]అల్లాహ్ అతడిని అవమానమునకు గురిచేసి గెంటివేశాడు. మరియు నసాయీ బుఖారీ షరతుపై ఆయిషా రజియల్లాహు అన్హా హదీసును ఉల్లేఖించారు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ చదువుతున్నప్పుడు ఒక షైతాను ఆయన వద్దకు వచ్చాడు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతడిని పట్టుకుని నేలపై పడవేసి అతని గొంతు నలిమసాగారు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు : చివరికి నేను అతని నాలిక తడిని నా చేతిపై పొందాను. ఒకవేళ సులైమాన్ అలైహిస్సలాం దుఆ లేకుంటే అతడు తెల్లవారంగానే బంధించబడి ఉండేవాడు చివరికి ప్రజలు అతనిని చూసేవారు. దీని అహ్మద్, అబూదావూద్ అబూ సయీద్ హదీసు నుండి ఉల్లేఖించారు అందులో ఇలా ఉంది. అప్పుడు నేను నా చెయ్యి జాపి అతని గొంతు నొక్క సాగాను. చివరికి నేను అతని చొల్లు చల్లదనమును నా ఈ రెండు వేళ్ళ మధ్య అంటే బొటన వ్రేలు మరియు దానికి దగ్గర ఉన్న వ్రేలు పై పొందాను. బుఖారీ రహిమహుల్లాహ్ తన సహీహ్ లో ముఅల్లఖ్ గా, జజమ్ గా సంపుటము 4 పేజి 487 ఫత్హుల్ బారీ లో అబూహురైరా రజియల్లాహు అన్హు నుండి ఉల్లేఖించారు. ఆయన ఇలా పలికారు : దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాకు రమజాను మాసపు జకాతు యొక్క పరిరక్షణ బాధ్యతను అప్పగించారు. అప్పుడు నా వద్దకు ఒక వ్యక్తి వచ్చి ఆహారంలో నుంచి తీసుకో సాగాడు. అప్పుడు నేను అతనిని పట్టుకుని అల్లాహ్ సాక్షిగా నేను నిన్ను దైవప్రవక్త ముందు ప్రవేశపెడతాను అని అన్నాను. అతను నిశ్చయంగా నేను అవసరం కలవాడిని, నాకు భార్యాపిల్లలు ఉన్నారు. నాకు అత్యవసరము ఉన్నది. అని సమాధానమిచ్చాడు. ఆయన అన్నారు నేను అతనిని వదిలేశాను. తెల్లవారంగానే దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఓ అబూహురైర నిన్న రాత్రి నీ ఖైదీ ఏమన్నాడు అని అడిగారు. నేను సమాధానమిస్తూ ఓ ప్రవక్తా అతడు తనకు అత్యవసరం ఉన్నదని, తనకు భార్యాపిల్లలు ఉన్నారని విన్నపించుకున్నాడు. నేను అతని పై జాలి చూపి అతనిని వదిలేశాను అని అన్నాను. దైవప్రవక్త దానికి ఇలా పలికారు అతడు అబద్ధం పలికాడు. అతడు మళ్ళీ వస్తాడు. అప్పుడు నేను దైవప్రవక్త అన్నట్లే అతడు మళ్ళీ వస్తాడని అనుకున్నాను. నేను

[25] *సూరతు సాద్ 35 ఆయతు*

[26] *సూరతు సాద్ 35 ఆయతు*

అతని కోసం మాటువేసి కూర్చున్నాను. అప్పుడు అతడు వచ్చి ఆహారము నుండి తీసుకో సాగాడు. అప్పుడు నేను అతడిని పట్టుకుని నేను నిన్ను దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రవేశపెడతాను అన్నాను. అతడు నన్ను వదిలేయండి. నాకు అవసరం ఉన్నది. మరియు నాకు భార్యాపిల్లలు ఉన్నారు. నేను మళ్ళీ రాను అన్నాడు. అప్పుడు నేను అతని పై జాలి చూపి అతనిని వదిలివేశాను. తెల్లవారగానే దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఓ అబూహురైరా నిన్న రాత్రి మీ ఖైదీ ఏమన్నాడు అన్నారు. నేను సమాధానమిస్తూ ఓ ప్రవక్తా అతడు తనకు అత్యవసరం ఉన్నదని, తనకు భార్యాపిల్లలు ఉన్నారని విన్నపించుకున్నాడు. నేను అతని పై జాలి చూపి అతనిని వదిలేశాను అని అన్నాను. దైవప్రవక్త దానికి ఇలా పలికారు అతడు మీతో అబద్ధం పలికాడు. అతడు మళ్ళీ వస్తాడు. అప్పుడు నేను మూడోసారి అతనికోసం మాటువేసి కూర్చున్నాను. అప్పుడు అతను వచ్చి ఆహారం నుండి తీసుకోసాగాడు. అప్పుడు నేను అతడిని పట్టుకుని నిన్ను దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందట ప్రవేశపెడతాను అన్నాను. ఇది చివరిగా మూడోసారి, నువ్వు ప్రతీసారి మళ్ళీ రానని వాదించావు. మళ్ళీ వచ్చావు. అప్పుడు అతను ఇలా పలికాడు మీరు నన్ను వదిలేయండి నేను మీకు కొన్ని పదాలను నేర్పిస్తాను వాటి ద్వారా అల్లాహ్ మీకు ప్రయోజనం కలిగిస్తాడు. అవి ఏమిటి అని అడిగాను. అప్పుడు అతను ఇలా పలికాడు : మీరు మీ మంచంపై పడుకోదలచినప్పుడు ఆయతల్ కుర్సీ : అల్లాహు లా ఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూమ్[27] మీరు ఆయతును చివరి వరకు చదవండి. మీపై అల్లాహ్ తరపు నుండి ఒక రక్షకుడు నియమింపబడుతాడు. ఉదయం అయ్యే వరకు షైతాను మీ దరిదాపులకు రాడు. అప్పుడు నేను అతడిని వదిలివేశాను. తెల్లవారగానే దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాతో నిన్న రాత్రి మీ ఖైదీ ఏమన్నాడు అని అన్నారు. నేను సమాధానమిస్తూ ఓ ప్రవక్త అతడు నాకు కొన్ని పదాలను నేర్పిస్తాడని వాటి ద్వారా అల్లాహ్ నాకు ప్రయోజనం కలిగిస్తాడని చెప్పాడు అని అన్నాను. అందుకని నేను అతనిని వదిలేశాను. ఆయన అవి ఏమిటి అని అడిగారు. నేను ఇలా అన్నాను : అతను నాతో మీరు మీ మంచంపై పడుకోదలచినప్పుడు ఆయతుల్ కుర్సి మొదటి నుంచి ఆయతు చివరి వరకు {అల్లాహు లా ఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూమ్} చదవండి అన్నాడు. మరియు అతడు నాతో ఇలా పలికాడు : అల్లాహ్ తరుపు నుండి ఒక పరిరక్షకుడు నియమింపబడుతాడు. మరియు తెల్లవారే వరకు షైతాను మీ దరిదాపులకు రాడు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు మేలును ఎక్కువగా ఆశించేవారు. దానికి దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు : అతడు అసత్యవంతుడై కూడా నీతో ఇది నిజం పలికాడు. ఓ అబూహురైర మూడు రాత్రుల నుండి మీతో సంభాషించినవాడు ఎవడో మీకు తెలుసా ?. నేను తెలియదు అన్నాను. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతను షైతాన్ అన్నారు.

---

[27] *సూరతుల్ బఖర-ఆయతు 255*

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలియపరచారని సఫియ రజియల్లాహు అన్హా నుండి బుఖారీ ముస్లిం ఉల్లేఖించిన ప్రామాణికమైన హదీసులో దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలియపరచారు :

***నిశ్చయంగా షైతాను ఆదమ్ సంతతి శరీరంలో రక్తము ప్రవహించినట్లు ప్రవహిస్తాడు.***

ఇమామ్ అహ్మద్ రహిమహుల్లాహ్ ముస్నద్ 4వ సంపుటము 216వ పేజిలో ప్రామాణికమైన సనద్ తో ఉల్లేఖించారు ఉస్మాన్ బిన్ అబిల్ ఆస్ రజియల్లాహు అన్హు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఓ దైవప్రవక్తా షైతాను నాకు, నా నమాజుకు, నా పఠనానికి మధ్య వాటిల్లుతున్నాడు అని పలికారు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానమిచ్చారు : అది షైతాను. అతనిని కిన్జబ్ అని పిలుస్తారు. అతని అనుభూతి నీకు కలిగినప్పుడు నీవు అల్లాహ్ తో అతని నుండి శరణు వేడుకో. మరియు నీ ఎడమ వైపు మూడుసార్లు ఊయి. నేను అలా చేశాను అల్లాహ్ అతనిని నా నుండి తొలగించాడు అని ఆయన తెలిపారు. అలాగే దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ప్రామాణిక హదీసులలో ఈ విషయం నిరూపితమైనది ప్రతీ మనిషితో పాటు దైవదూతల్లోంచి, షైతానుల్లోంచి ఒక సహవాసి ఉంటాడు చివరికి దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు కూడా కానీ అల్లాహ్ అతనికి వ్యతిరేకంగా ఆయనకు సహాయం చేశాడు. అతడు ఇస్లాం స్వీకరించాడు. అతడు మేలు గురించి మాత్రమే ఆయనకు ఆదేశిస్తాడు. అల్లాహ్ గ్రంథము, ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నతు మరియు ఉమ్మత్ యొక్క ఇజ్మా జిన్ను మానవుని శరీరంలో ప్రవేశిస్తాడని మరియు అతనిని ప్రభావితం చేస్తాడని సూచిస్తున్నవి. అటువంటప్పుడు జ్ఞానవంతుడికి దానిని ఎటువంటి జ్ఞానం మరియు ఎటువంటి మార్గదర్శకం లేకుండా తిరస్కరించటం ఎలా సమ్మతమగును. అంతేకాదు ఇది అహ్లె సున్నత్ వల్ జమాఅత్ కు విభేదించే నవీన పోకడలను అవలంభించే కొందరిని అనుకరించటం అగును. అల్లాహ్ సహాయం కలుగుగాక. లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్. ఓ పాఠకుడా నేను ఈ విషయంలో జ్ఞానవంతుల మాటల్లోంచి నాకు సౌలభ్యం కలిగిన వాటిని నీకు తెలియపరుస్తాను. ఇన్షా అల్లాహ్. అల్లాహ్ యొక్క ఈ వాక్యము విషయంలో ఖుర్ఆన్ వ్యాఖ్యాతులు రహిమహుముల్లాహ్ మాటల ప్రకటన : వడ్డీ సొమ్ము తినేవారు షైతాను పట్టటంవల్ల ఉన్మాది అయినవాని వలె నిలబడుతారు.[28]

అల్లాహ్ యొక్క ఈ వాక్యము విషయంలో అబూ జాఫర్ బిన్ జరీర్ రహిమహుల్లాహ్ ఇలా తెలియపరచారు : వడ్డీ సొమ్ము తినేవారు షైతాను పట్టటంవల్ల ఉన్మాది అయినవాని వలె నిలబడుతారు.[29]ఆయన తెలిపిన

[28] *సూరతుల్ బఖర-ఆయతు 275*

[29] *సూరతుల్ బఖర-ఆయతు 275*

పదాలు : అంటే దాని ద్వారా షైతాను అతడిని ఇహలోకంలో పిచ్చివాడు చేస్తాడు. మరియు అతని గొంతు నులిమి వేసి అతడిని నేలకేసి పడవేస్తాడు (మినల్ మస్సి) అంటే పిచ్చితనముతో.

ఈ ప్రస్తావించబడిన వాక్యము వ్యాఖ్యానంలో ఇమామ్ బగవీ రహిమహుల్లాహ్ ఇలా పలికారు ఆయన వ్యాఖ్యానించినది : షైతాను పట్టటంవల్ల ఉన్మాది అయినవాని వలె నిలబడుతారు.[30]అంటే పిచ్చితనము. మనిషి తాకబడినాడు కావున అతడు తాకబడినాడు అతడు పిచ్చివాడైనప్పుడు.

ఈ ప్రస్తావించబడిన వాక్యము వ్యాఖ్యానంలో ఇమామ్ ఇబ్నె కసీర్ రహిమహుల్లాహ్ ఇలా పలికారు ఆయన వ్యాఖ్యానించినది : వడ్డీ సొమ్ము తినేవారు షైతాను పట్టటంవల్ల ఉన్మాది అయినవాని వలె నిలబడుతారు.[31]అంటే వారు ప్రళయదినమున తమ సమాధుల నుండి నేలపై పడవేయబడినవాడు పడిన స్థితి నుండి మరియు షైతాను పట్టిన వాడు లేచి నిలబడినట్లు నిలబడుతారు. మరియు ఎందుకంటే అతను అసహ్యకరమైన విధంగా నిలబడుతాడు. ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు ఇలా తెలిపారు : వడ్డీ తినేవాడు ప్రళయదినమున పిచ్చి పట్టిన వాడై గొంతు నలుముతూ లేపబడుతాడు. దీనిని ఇబ్నె అబీ హాతిమ్ ఉల్లేఖించి ఇలా పలికారు మరియు

ఇదే విధంగా ఔఫ్ ఇబ్నె మాలిక్, సయీద్ ఇబ్నె జుబైర్, సుద్దీ, రబీ బిన్ అనస్, ఖతాద మరియు మఖాతిల్ బిన్ హయ్యాన్ నుండి ఉల్లేఖించబడినది. ఆయన రహిమహుల్లాహ్ మాటలు సమాప్తమైనవి.

మరియు ఇమామ్ ఖుర్తుబీ రహిమహుల్లాహ్ అల్లాహ్ యొక్క ఈ వాక్యము విషయంలో తన వ్యాఖ్యానంలో ఇలా పలికారు : వడ్డీ సొమ్ము తినేవారు షైతాను పట్టటంవల్ల ఉన్మాది అయినవాని వలె నిలబడుతారు.[32]ఈ వాక్యములో జిన్నూ తరుపు నుండి కలిగే ప్రభావమును తిరస్కరించి అది స్వాభావిక చర్యగా పరిగణించి షైతాను మానవుని శరీరంలో ప్రవేశించడని మరియు అతను తాకడని చెప్పేవారి తిరస్కారము తప్పు అన్న దానిపై ఆధారము కలదు. ఈ అర్ధములో ఖుర్ఆన్ వ్యాఖ్యాతుల మాటలు చాలా ఉన్నవి. దానిని చూడదలచినవాడు దానిని పొందుతాడు.

షేకుల్ ఇస్లామ్ ఇబ్నె తైమియ రహిమహుల్లాహ్ తన పుస్తకం ఈజాహుద్దలాలతి ఫీ ఉమూమిర్రిసాలతి లిస్సఖ్లైని లో ఇలా తెలిపారు : ఇది మజ్మూఉల్ ఫతావా సంపుటము 19 పేజి 9 నుండి 65 వరకు లో ఉన్నది : ఇందుకనే ముతజిలాలో నుంచి ఒక వర్గము జుబ్బాయీ, అబూబకర్ రాజీ మరియు ఇతరులు లాంటి వారు జిన్నూ మూర్చపోయిన వారి శరీరంలో ప్రవేశించటమును నిరాకరించారు. వారు జిన్నూ ఉనికిని

*[30] సూరతుల్ బఖర-ఆయతు 275*

*[31] సూరతుల్ బఖర-ఆయతు 275.*

*[32] సూరతుల్ బఖర-ఆయతు 275*

నిరాకరించలేదు. ఇది బహిర్గతమవటం అన్నది దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నఖలు చేయబడిన దానిలో లేదు. వారు ఈ విషయంలో తప్పిదం చేసినవారు అవుతారు. అందుకనే అష్అరీ అహ్లె సున్నత్ వల్ జమాఅత్ వ్యాసములలో వారు జిన్ను మూర్ఛబోయిన వాని శరీరంలో ప్రవేశిస్తుందని తెలిపారని ప్రస్తావించారు. అల్లాహ్ ఇలా సెలవిచ్చినట్లు : వడ్డీ సొమ్ము తినేవారు షైతాను పట్టటంవల్ల ఉన్మాది అయినవాని వలె నిలబడుతారు.[33]అబ్దుల్లాహ్ ఇబ్నె అహ్మద్ బిన్ హన్బల్ ఇలా పలికారు నేను నా నాన్నగారితో చాలా మంది జిన్ను మానవుని శరీరంలో ప్రవేశించడని వాదిస్తున్నారు అని పలికాను. దానికి ఆయన సమాధానమిస్తూ : ఓ నా ప్రియ కుమారుడా తన నాలికతో ఇలా పలికినవారు అబద్ధం పలుకుతున్నారు. ఈ అంశము దాని చోట సవివరంగా తెలుపబడినది. మరియు ఆయన రహిమహుల్లా ఫతావాలో నుంచి 24 వ సంపుటము పేజి 276 - 277 లో ఇలా కూడా ప్రస్తావించారు : జిన్నుల ఉనికి అల్లాహ్ గ్రంధము మరియు ఆయన ప్రవక్త సున్నత్ తో నిరూపితమైనది. మరియు ఉమ్మత్ యొక్క పూర్వీకుల, దాని అయిమ్మాల ఏకాభిప్రాయము కలదు. అలాగే జిన్నులు మానవ శరీరంలో ప్రవేశము అయిమ్మాల మరియు అహ్లె సున్నత్ వల్ జమాఅత్ ల ఏకాభిప్రాయముతో నిరూపితమైనది. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : వడ్డీ సొమ్ము తినేవారు షైతాను పట్టటంవల్ల ఉన్మాది అయినవాని వలె నిలబడుతారు.[34]ప్రామాణిక హదీసులో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు : నిశ్చయంగా షైతాను ఆదమ్ సంతతి శరీరంలో రక్తము ప్రవహించినట్లు ప్రవహిస్తాడు.

అబ్దుల్లాహ్ బిన్ అల్ ఇమామ్ అహ్మద్ బిన్ హన్బల్ ఇలా తెలియపరచారు నేను నా తండ్రి గారితో ఇలా అడిగాను నిశ్చయంగా చాలా మంది జిన్ను ప్రభావితుడైన వారి శరీరంలో ప్రవేశించడని అంటున్నారు. ఆయన సమాధానమిస్తూ వారు అబద్ధం పలుకుతున్నారు అన్నారు. అతడు మాట్లాడే వ్యక్తి అతని నాలుకతోనే మాట్లాడుతున్నాడు. ఇది ఏదైతే పలకబడింతో ప్రసిద్ధి చెందిన విషయము. నిశ్చయంగా అతడు మనిషిని ప్రభావితం చేస్తాడు. అప్పుడు అతను ప్రభావితుడైన వ్యక్తికి తెలియని భాషలో మాట్లాడుతాడు. మరియు అతని శరీరంపై పెద్ద దెబ్బను కొడుతాడు ఒక వేళ అదే దెబ్బ ఏదైన ఒంటెపై కొడితే పెద్ద ప్రభావమునే కలిగించును. దీనికి తోడు ప్రభావితుడైన వ్యక్తికి ఆ దెబ్బ ప్రభావితం చేయదు. మరియు అతడు మాట్లాడే మాట గురించి అతనికి తెలియదు. ఒక్కొక్కసారి ప్రభావితుడైన వ్యక్తి ప్రభావితుడు కాని వ్యక్తిని లాగుతాడు.

---

[33] *సూరతుల్ బఖర-ఆయతు 275.*

[34] *సూరతుల్ బఖర-ఆయతు 275.*

మరియు తాను కూర్చున్న పడకనే లాగి పడేస్తాడు. మరియు పరికరములను ఇటు నుండి అటు మార్చివేస్తాడు. మరియు అవే కాకుండా చాలా వాటిని చేస్తాడు వాటిని చూసిన వాడికి తెలుస్తుంది మనిషి నోట మాట్లాడేవాడు మరియు ఈ శరీరములను కదిలించే వాడు మనిషి కాదు ఇంకో రకం అని.

జిన్ను ప్రభావితుడైన వారి శరీరంలో ప్రవేశించటమును నిరాకరించేవారు ముస్లిం అయిమ్మాలలో లేరు. మరియు ఎవరైతే దీనిని నిరాకరించి షరీఅత్ దీనిని నిరాకరిస్తుందని వాదించేవాడు షరీఅత్ పై అబద్ధమును ఆపాదించాడు. మరియు దీనిని విబేధించేవి షరీఅత్ ఆధారాలలో లేవు.

ఇమామ్ ఇబ్నె ఖయ్యిమ్ రహిమహుల్లాహ్ తన పుస్తకం జాదుల్ మఆద్ ఫీ హద్ యి ఖైరిల్ ఇబాద్ 4వ సంపుటము పేజి 66 - 69 లో తెలిపారు అవి ఇలా ఉన్నవి : మూర్ఛ రెండు రకాలు : 1) భూమి యొక్క చెడ్డ ఆత్మల వలన కలిగే మూర్ఛ 2) పేలవమైన వ్యర్థాల కలయిక వలన కలిగే మూర్ఛ. రెండవ రకము దాని కారణం విషయంలో, దాని వైద్యం విషయంలో వైద్యులు సంభాషిస్తారు.

ఇక ఆత్మల ప్రభావము : వారి ఇమాములు, వారి బుద్ధిమంతులు దానిని అంగీకరిస్తున్నారు మరియు దానిని తిరస్కరించరు. మరియు దాని వైద్యము ఈ హానికరమైన దుష్ట ఆత్మలను గౌరవనీయులైన, దాతృత్వం గల ఉన్నతమైన ఆత్మలతో ఎదిరించటం ద్వారా జరుగుతుందని వారు అంగీకరిస్తున్నారు. అప్పుడు వాటి ప్రభావములు ఒకదానితో ఒకటి నెట్టుకుంటాయి. మరియు వాటి చర్యలు వ్యతిరేకించుకుంటాయి. మరియు వాటిని నిర్వీర్యం చేస్తాయి. బఖరాతు తన కొన్ని పుస్తకాలలో దీనిపై ఆధారం చూపారు. ఆయన మూర్ఛ యొక్క కొంత వైద్యమును ప్రస్తావించారు. మరియు ఆయన ఇలా చెప్పారు : ఇది కేవలం మిశ్రమాల వలన, పదార్థాల వలన సంభవించే మూర్ఛకు మాత్రమే ప్రయోజనం కలిగిస్తుంది.

ఇక ఆత్మల వలన కలిగే మూర్ఛకు ఈ వైద్యము ప్రయోజనం కలిగించదు.

ఇక వైద్యుల అజ్ఞానం, వారి పతనము, వారి దిగజారుడుతనం మరియు నాస్తికత్వమును విశ్వసించేవారు వీరందరు ఆత్మల ప్రభావమును తిరస్కరిస్తారు. మరియు అవి మూర్ఛబోయిన వారి శరీరంలో ప్రభావితం చేస్తాయన్న విషయమును అంగీకరించరు. వారితో అజ్ఞానం మాత్రమే ఉన్నది. మరియు వైద్య పరిశ్రమలో దానిని ఎదుర్కొనేది ఏది లేదు. మరియు జ్ఞానం, ఉనికి దానికి సాక్ష్యం. కొన్ని మిశ్రమాల ఆధిక్యత విషయంలో వారి ఈ సూచన దాని కొన్ని రకాలలో నిజమగును, అన్నింటిలో కాదు. ఆయన చెబుతూ ఇలా కూడా చెప్పారు : నాస్తిక వైద్యులు మిశ్రమాల ప్రభావమును ఒక దానిని మాత్రమే నిరూపించారు. బుద్ధి ఉన్నవాడు, ఈ ఆత్మల గురించి, వాటి ప్రభావాల గురించి జ్ఞానం ఉన్నవాడు వీరందరి అజ్ఞానం వలన మరియు వారి బుద్ధి బలహీనత వలన నవ్వుతాడు. ఈ రకము యొక్క వైద్యము రెండు విషయముల

ద్వారా జరుగును : ఒకటి మూర్ఛ ప్రభావమునకు గురి అయిన వారి తరుపు నుండి మరియు ఇంకొకటి వైద్యం చేసే వారి తరుపు నుండి. మూర్ఛ ప్రభావమునకు గురి అయిన వ్యక్తి తరుపు నుండి జరిగే వైద్యము అతని స్వయ శక్తి తో, ఈ ఆత్మలను పుట్టించిన వాడి వైపు, వాటిని సృష్టించిన వాడి వైపు అతని సత్య దృష్టితో మరియు హృదయం, నాలుక సహకరించిన సరైన శరణముతో అగును. నిశ్చయంగా ఇది యుద్ధం యొక్క ఒక రకము. యోధుడు తన శతృవునితో ఆయుధం ద్వారా ప్రతీకారం తీర్చుకోవటం రెండు విషయముల ద్వారా పూర్తగును : ఒకటి ఆయుధం మంచిదై ఉండాలి. రెండు దానిని ఉపయోగించేవాడు బలవంతుడై ఉండాలి. ఈ రెండిటిలో నుంచి ఏ ఒకటి లేకపోయినా ఆయుధం ఎక్కువ ప్రయోజనం కలిగించదు. అటువంటప్పుడు రెండునూ లేకపోయినప్పుడు ఏమగును.

మరియు హృదయం తౌహీదు, నమ్మకం, దైవభీతి మరియు శ్రద్ధ నుండి శూన్యమగును. మరియు అతని కొరకు ఎటువంటి ఆయధం ఉండదు.

రెండు వైద్యం చేసే వారి తరుపు నుండి, అందులో ఈ రెండు విషయములు కూడా ఉండాలి. వైద్యం చేసేవారు ఈ పలుకు పలకితే చాలు : ఉఖ్రుజ్ మిన్హు (నీవు అతని నుండి వైదొలగిపో) లేదా ఇలా పలకాలి : బిస్మిల్లాహ్ (అల్లాహ్ నామముతో), లేదా ఇలా పలకాలి : లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్ (కీడు నుండి దూరంగా ఉండే శక్తి మరియు ప్రయోజనమును పొందే శక్తి అల్లాహ్ తో మాత్రమే కలుగును). మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికేవారు : అల్లాహ్ శతృవు వైదొలగిపో. నేను అల్లాహ్ ప్రవక్తను. మరియు నేను మా షేఖును చూసేవాడిని. ఆయన జిన్నుతో ప్రభావితుడైన వ్యక్తి వద్దకు మనిషిని పంపించేవారు. అతడు అతనిలో ఉన్న ఆత్మతో సంభాషించేవాడు. మరియు ఇలా పలికేవాడు : షేఖు నిన్ను వైదొలగమని అంటున్నారు. నిశ్చయంగా నీకు ఇది సమ్మతం కాదు. ప్రభావితుడైన వ్యక్తి ఉపశమనం చెందేవాడు. ఒక్కొక్కసారి అతను స్వయంగా సంభాషించేవాడు. మరియు ఒక్కొక్కసారి కొట్టటం వలన దుష్ట ఆత్మ అతని నుండి వైదొలిగేది. అప్పుడు ప్రభావితుడికి నొప్పి కలిగేది కాదు. మరియు దానిని చాలా సార్లు మేము, ఇతరులు కళ్ళారా చూసేవారము. ఆయన ఇలా కూడా పలికారు : మొత్తానికి ఈ రకము ఏదైతే జిన్ను పట్టడం మరియు దాని వైద్యమును జ్ఞానము, బుద్ధి మరియు గ్రహించే శక్తి తక్కువ ఉన్నవారు మాత్రమే నిరాకరిస్తారు. అతని కుటుంబం పై దుష్ట ఆత్మల ఆధిపత్యం అన్నది వారికి ధర్మం పట్ల ఆచరణ తక్కువగా ఉండటం వలన మరియు వారి హృదయములు, వారి నాలుకలు స్మరణ నుండి మరియు శరణు వేడుకునే ప్రవచనముల నుండి మరియు నబవీ, విశ్వాసపు రక్షణల నుండి శూన్యంగా ఉండటం వలన జరిగేది. అప్పుడు దుష్ట ఆత్మ ఎటువంటి ఆయుధం లేని వ్యక్తిని చుట్టుకుంటుంది. ఒక్కొక్కసారి అతడు నగ్నంగా ఉన్నప్పుడు ఇది అతనిపై ప్రభావం చూపుతుంది. ఇక్కడితో షేఖ్ రహిమహుల్లా మాటలు పూర్తయినవి.

జిన్ను మానవుని శరీరంలో ప్రవేశించడం సమ్మతం అన్న దానిపై మేము ప్రస్తావించిన ధార్మిక ఆధారాలు మరియు అహ్లె సున్నత్ వల్ జమాఅత్ యొక్క ఇజ్మా నుండి దీనిని నిరాకరించే వారి అసత్యాలు మరియు గౌరవనీయులైన షేక్ అలీ తంతావీ నిరాకరించిన దానిలో తప్పిదము పాఠకుల ముందు స్పష్టమవుతుంది.

మరియు తనను సత్యం వైపుకు మార్గనిర్దేశం చేయబడినప్పుడు తాను సత్యం వైపునకు మరలుతానని తన మాటల్లో వాగ్దానం చేశారు. బహుశా ఆయన మేము ప్రస్తావించిన వాటిని చదివిన తరువాత సరైన దాని వైపునకు మరలుతారేమో. అల్లాహ్ మాకు మరియు ఆయనకు సన్మార్గము, అనుగ్రహము ప్రసాదించాలని అల్లాహ్ ను మేము వేడుకుంటున్నాము. మేము ప్రస్తావించిన వాటిలో నుంచి నద్వ పత్రిక 14/10/1407 హజ్రీ శకంలో పేజి నెంబరు 8 లో డాక్టర్ ముహమ్మద్ ఇర్ఫాన్ గారి నుండి వెలువడిన మాటలు ఉటంకించబడినవి. దానిలో జునూన్ అన్న పదము వైద్య నిఘంటువు నుండి అదృశ్యమైనట్లు తెలుస్తుంది. మరియు జిన్ను మానవునిలో ప్రవేశించటం మరియు అతని నాలుకతో మాట్లాడటం 100 శాతం తప్పుడు శాస్త్రీయ భావన అని ఆయన పేర్కొన్నారు. ఇదంతా అసత్యము. ఇది ధార్మిక విషయాల గురించి మరియు అహ్లె సున్నత్ వల్ జమాఅత్ లో నుండి పండితులు నిరూపించిన వాటి గురించి జ్ఞానము తక్కువ ఉండటం వలన జరిగినది. ఈ విషయం చాలా మంది వైద్యుల నుండి అదృశ్యమవటం అది ఉనికిలో లేకపోవటానికి ఆధారం కాదు. అంతే కాదు దాని గురించి ధర్మం విషయంలో నిజాయితీ, అమానత్, దూరదృష్టితో ఖ్యాతిగాంచిన పండితుల జ్ఞానం వలన అది వారి పెద్ద అజ్ఞానం పై సూచిస్తుంది. ఇంకా అది అహ్లె సున్నత్ వల్ జమాఅత్ తరుపు నుండి ఇజ్మా. దానిని షేకుల్ ఇస్లామ్ ఇబ్నె తైమియ అహ్లె ఇల్మ్ నుండి నకలు చేశారు. మరియు ఆయన అబుల్ హసన్ అల్ అషఅరీ నుండి ఆయన అహ్లె సున్నత్ వల్ జమాఅత్ నుండి నకలు చేశారని నకలు చేశారు. మరియు అబుల్ హసన్ అషఅరీ నుండి అల్లామ అబూ అబ్దిల్లాహ్ ముహమ్మద్ ఇబ్నె అబ్దుల్లాహ్ అష్షిబలీ అల్ హనఫీ మరణం 799 గారు కూడా దానిని నకలు చేశారు.

ఆయన పుస్తకం : ఆకాముల్ మర్జాన్ ఫీ గరాయిబిల్ అక్బార్ వ అహ్కాముల్ జాన్ని . ప్రస్తావించబడిన పుస్తకము యొక్క 51వ అధ్యాయంలో.

ఇబ్నె ఖయ్యిమ్ రహిమహుల్లాహ్ తెలిపిన వాటిలో ముందు ప్రస్తావించబడినది వైద్యుల ఇమామ్ లు మరియు వారిలో బుద్ధిమంతులు దానిని అంగీకరించే వారని మరియు దానిని ఖండించేవారు కాదని. కాకపోతే దానిని అజ్ఞాన వైద్యులు, వారిలో దిగజారినవారు మరియు వారిలో నాస్తికులు నిరాకరించారు. ఓ పాఠకుడా దీనిని తెలుసుకో మరియు మేము ప్రస్తావించిన సత్యాన్ని అట్టిపెట్టుకో. మరియు అజ్ఞాన వైద్యుల వలన మరియు ఈ విషయంలో జ్ఞానం లేకుండా, అంతఃదృష్టి లేకుండా అజ్ఞాన వైద్యులను, బిదఅతీలైన మూతజిలాను, ఇతరులను అనుకరించి పలికే వారి వలన మోసపోకండి. వల్లాహుల్ ముస్తఆన్.

**గమనిక:**

మేము ప్రస్తావించినటువంటి దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సహీహ్ హదీసులు మరియు అహ్లె ఇల్మ్ (పండితుల) మాటలు జిన్నుతో సంభాషించటం, అతనిని హితోపదేశం చేయటం, అతనిని ఇస్లాం వైపు ఆహ్వానించటం మరియు అతను దానిని స్వీకరించటం వంటి చర్యలు సూరె సాద్ లో సులైమాన్ అలైహిస్సలాం గురించి అల్లాహ్ యొక్క వాక్కు సూచించిన దానికి విరుద్ధం కాదని సూచిస్తున్నవి. "ఓ నా ప్రభూ! నన్ను క్షమించు, నా తరువాత మరెవ్వరికీ లభించనటువంటి సామ్రాజ్యాన్ని నాకు ప్రసాదించు. నిశ్చయంగా, నీవే సర్వప్రదుడవు!" అలాగే అతనిని మంచి గురించి ఆదేశించటం మరియు అతనిని చెడు నుండి వారించటం మరియు మనిషి శరీరం నుండి అతను బయటకు రావటం నుండి నిరాకరించినప్పుడు అతనిని కొట్టటం ఇవన్నీ ఈ ప్రస్తావించబడిన ఆయతుకు విరుద్ధం కాదు. అంతేకాక ఇది దుర్మార్గునిని ఖండిచటానికి, బాధితునికి సహాయం చేయటానికి మంచి గురించి ఆదేశించటానికి మరియు చెడు నుండి వారించటానికి తప్పనిసరి. ఏ విధంగానైతే అది మానవునితో చేయబడుతుందో అలా. ప్రామాణికమైన హదీసులో ముందే ప్రస్తావించబడినది దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారని : నేను షైతాను గొంతును పిసికివేశాను చివరికి అతని చెల్లు ప్రవహించసాగింది. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం చేతిపై. మరియు ఆయన ఇలా పలికారు : ఒక వేళ నా సోదరుడు సులైమాన్ దుఆ లేకపోతే అతడు బంధించబడి ఉదయం చేసేవాడు. చివరికి అతనిని ప్రజలు చూసుకునేవారు. ముస్లిం యొక్క ఒక రివాయత్ లో దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి అబూదర్దా రజియల్లాహు అన్హు యొక్క హదీసు ఇలా ఉంది ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు : నిశ్చయంగా అల్లాహ్ శత్రువైన ఇబ్లీసు అగ్ని జ్వాలను నా ముఖంపై వేయటానికి తీసుకొచ్చాడు. అప్పుడు నేను అఊజు బిల్లాహి మిన్క (నేను అల్లాహ్ తో నీ నుండి రక్షణను వేడుకుంటున్నాను) అని మూడుసార్లు పలికాను. ఆ తరువాత అల్లాహ్ శాపం ఆలస్యం కాకుండా నీపై సంపూర్ణంగా కురియు గాక అని మూడుసార్లు పలికాను. ఆ తరువాత నేను అతనిని పట్టుకోదలిచాను. అల్లాహ్ సాక్షిగా ఒకవేళ మన సోదరుడు సులైమాన్ దుఆనే లేకపోతే అతడు బంధించబడి ఉదయం చేసేవాడు. అతనితో మదీనా వాసుల పిల్లలు ఆడుకునేవారు. ఈ అర్ధంలో చాలా హదీసులు కలవు. మరియు ఇలాగే పండితుల (విజ్ఞానుల) మాటలు కలవు.

మరియు మేము ప్రస్తావించిన దానిలో సత్యమును కోరుకునే వారి కొరకు సరిపోయే, తృప్తినిచ్చే విషయం కలదని నేను ఆశిస్తున్నాను. మరియు నేను అల్లాహ్ తో ఆయన మంచి నామముల ద్వారా మరియు ఆయన ఉత్తమ గుణాల ద్వారా ముస్లింలందరికి తన ధర్మమును అర్ధం చేసుకునే, దానిపై స్థిరంగా ఉండే సౌభాగ్యమును కలిగించమని మరియు మా అందరిపై మాటలలో, చేష్టలలో సత్యమును పొందేటట్లు ఉపకారం చేయమని మరియు మమ్మల్ని, ముస్లిములందరిని జ్ఞానం లేకుండా మాట్లాడటం నుండి మరియు జ్ఞానం లేకుండా తిరస్కరించటం నుండి రక్షించమని అర్ధిస్తున్నాను.

అల్లాహ్ తన దాసుడైన, తన ప్రవక్త అయిన మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై, ఆయన కుటుంబంపై, ఆయన సహచరులపై మరియు దాతృత్వంతో ఆయనను అనుసరించే వారిపై శుభాలను కలిగించుగాక.

# విషయ సూచిక

ముందుమాట....4
మంత్రజాలం, జ్యోతిష్కం యొక్క ఆదేశం మరియు దానికి సంబంధించిన వాటి ఆదేశం. ....1
భార్య భర్తకు చేతబడి చేయటం....10
చేతబడి చేసేవారిని, గారడి చేసేవారిని అడగటం యొక్క ధర్మాదేశం: ....12
జిన్నుల సహాయం తీసుకునే నాటు వైద్యుని వద్ద వైద్యం చేసుకోవటం....15
చేతబడికి ధర్మపరంగా వైద్యం: ....16
మానవునిలో జిన్ను ప్రవేశం విషయంలో వాస్తవము యొక్క స్పష్టత మరియు దానిని నిరాకరించే వారిపై ఖండన. ....20
గమనిక: ....30